

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మకం
- ఏపీ మత్స్య, వ్యవసాయరంగాలకు ఎంతో ప్రయోజనం
- మంత్రి నారా లోకేష్ హర్షం

5

# యువరక్తంతో.. టీడీపీ మరింత బలోపేతం



- పదవుల్లో సమర్థులకు పెద్దపీట
- ప్రజలతో మమేకమై పనిచేయాలి
- పనితీరు బాగాలేకుంటే పక్కనపెడతా
- చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి
- తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- కార్యకర్తలకు సముచిత గుర్తింపు
- నాయకులెవరూ వారిని విస్మరించొద్దు
- గతంలో కంటే పది శాతం ఓట్లు పెరగాలి
- పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం..

# పడగొట్టినవి నిలబెడదాం

- ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా రాయలసీమ
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- 10 జిల్లాల్లో 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు



5

# కాలంతో పాటు మారాలి

- మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి
- తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు
- దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్
- అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబు
- కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11
- పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది
- గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలి

3



- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో మంత్రి లోకేష్
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి శిక్షణ తరగతులను ప్రారంభించిన మంత్రి



## 4వ సారి సీఎం...

# అయినా సామాన్య కార్యకర్తలా!

- టీడీపీ పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌నకు హాజరు
- శిక్షణా తరగతిలో చివరి వరసలో కూర్చున్న సీఎం చంద్రబాబు
- నాయకులు చెప్పేది శ్రద్ధగా విని నోట్స్ రాసుకున్న వైనం

అమరావతి (చైతన్యరథం): పార్టీ అధినేతగా, 4వ సారి ముఖ్యమంత్రిగా ఉన్నా పార్టీ కార్యక్రమంలో మాత్రం సీఎం చంద్రబాబు నాయుడు సామాన్య కార్యకర్తగా మారిపోయారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్లమెంట్ కమిటీల శిక్షణ తరగతుల్లో సీఎం చంద్రబాబు ఒక సామాన్య కార్యకర్తలా చివరి బెంచీలో కూర్చుని పాఠాలు వినడం అందరినీ ఆశ్చర్యపరిచింది. శిక్షకులు చెబుతున్న అంశాలను ఆయన ఎంతో ఏకాగ్రతతో గమనిస్తూ, నోట్స్ రాసుకోవడం చూసి పార్టీ శ్రేణులు, నాయకులు ఫిదా అయ్యారు. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై ఈ వర్క్ షాప్ నిర్వహించారు. అధినేత చంద్రబాబు..శిక్షణ జరుగుతున్న గదుల్లోకి వెళ్లి చివరి సీట్లో కూర్చుని శిక్షణా శిబిరాల్లో మొత్తం ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.

నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ సిద్ధాంతాలు, క్యాడర్ మేనేజ్మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్ షాప్ జరిగింది. ఒక్కో పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్లకు కలిపి 1050 మంది వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. పార్టీ విధానాలు, ఆలోచనలు, సిద్ధాంతాలపై నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ఆలోచనలు వివరించారు. కార్యకర్తే అధినేత అనే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి అంతా పని చేయాలని నాయకులకు సూచించారు.

సామాన్య కార్యకర్తగా చంద్రబాబు ఒదిగిపోయిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రతి రూంలోకి వెళ్లి వర్క్ షాప్‌లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. సాధారణంగా ఇలాంటి వర్క్‌షాప్‌ల్లో అధినేతలు వేదికపై కూర్చుని ప్రసంగించి వెళ్లిపోతుంటారు. కానీ, చంద్రబాబు వెనుక వరుసలో కూర్చుని శిక్షణను పర్యవేక్షించడం ద్వారా కొత్తతరం నేతలకు ఒక బలమైన సంకేతం పంపారు. నేర్చుకునే విషయంలో ఎప్పుడూ వెనకడుగు వేయకూడదని..చంద్రబాబు చెబుతూనే ఉంటారు. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ఉన్న ఆ నేర్చుకునే తపన, పని పట్ల ఉన్న నిబద్ధత యువ నాయకులకు స్ఫూర్తిదాయకమంటూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్‌లో సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు.

# యువరక్తంతో.. పార్టీ మరింత బలోపేతం



అమరావతి (చైతన్యరథం): మరింత శక్తితో, ఉత్సాహంతో పనిచేసేందుకు టీడీపీని యువరక్తంతో నింపుతున్నామని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. రానున్న అన్ని ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధించేలా నేతలు, కార్యకర్తలు రెట్టించిన పౌరుషంతో ముందుకు కదలాలని పిలుపు ఇచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...పార్టీ ఎప్పటికప్పుడు మరింత సమర్థవంతంగా పని చేసేలా రోజురోజుకూ బలోపేతం కావాలన్నారు. అందుకే పార్టీలో యువరక్తానికి ప్రాధాన్యం ఇచ్చాం. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎనభై శాతం మంది కొత్తవారికి, చదువుకున్న వారికి ఎంపీ, ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించాం. దేశంలోనే యంగ్ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచింది. సమర్థులకు పెద్ద పీట వేశాం. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించాం. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాలను పార్టీ అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయం చేసుకోవాలి. పార్టీ కార్యక్రమాలు ఎవరు బాగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తాం. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీ కీలకం. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పార్లమెంట్ అధ్యక్షులతో ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రి సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### ప్రజలతో మమేకం కావాలి

పార్టీలో ఎవరికి ఏ పదవిచ్చినా కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటున్నాం. మీరు సమర్థవంతమైన నాయకులుగా తయారవ్వడానికి ఇదొక వేదిక. పార్లమెంట్ అధ్యక్షులకు పార్టీలో మంచి ప్రాధాన్యత ఉంటుంది. మంత్రులు కూడా పార్లమెంట్ పార్టీ అధ్యక్షులతో సమన్వయం చేసుకోవాలి. కూటమిలోని జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. 2024లో ఎన్నికల్లో కూటమికి ఎన్ని ఓట్లు వచ్చాయో అంతకు పది శాతం ఓట్లు అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలి. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో 2024 ఎన్నికలకంటే కూటమి నేడు మరింత బలోపేతమైంది. ఎన్నికలప్పుడే ప్రజల వద్దకు వెళ్లడం కాదు... ప్రభుత్వం చేసే కార్యక్రమాలను వివరించేందుకు వారితో మమేకం కావాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

### పార్టీయే సుప్రీం

పార్టీ కంటే ఏదీ ముఖ్యం కాదు..ఎవరు నిర్లక్ష్యం వహించినా పక్కనబెడతా. పార్టీ సిద్ధాంతానికి అందరూ కట్టుబడి పని చేయాలి. వచ్చిన అధికారాన్ని మళ్లీ నిలబెట్టుకునే బాధ్యత నాయకత్వం, శ్రేణులపై ఉంది. పార్టీలో కార్యకర్తే...అధినేత. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే నాయకులుగా మీరు, మీతో పాటు పార్టీ శాశ్వతంగా ఉంటుంది. టీడీపీ ఒక కుటుంబం. గత ప్రభుత్వంలో కార్యకర్తలు కష్టాలు పడ్డారు..ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పసుపు జెండా కోసం రక్తం చిందించారు. అనేక త్యాగాలు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలి... కార్యకర్తల ద్వారానే జరగాలి. నాయకులెవరూ కేడర్‌ను విస్మరించవద్దు. ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్యకర్తలతో అనుసంధానం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### చేసిన మంచి చెప్పుకోవాలి

ఎవరికి కేటాయించిన స్థానాల్లో వారే పని చేయాలి. కావాలని ఎక్కడైనా వివాదాలు సృష్టిస్తే



- పదవుల్లో సమర్థులకు పెద్దపీట
- ప్రజలతో మమేకమై పనిచేయాలి
- పనితీరు బాగాలేకుంటే పక్కనపెడతా
- చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి
- తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- కార్యకర్తలకు సముచిత గుర్తింపు
- నాయకులెవరూ వారిని విస్మరించొద్దు
- గతంలో కంటే పది శాతం ఓట్లు పెరగాలి
- పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

పక్కనబెడతాం. ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీ విధానాలకు అనుగుణంగా పని చేయాలి. ఆర్థికేతర సమస్యల్లో రెవెన్యూ పెద్ద సమస్య. ఎన్నికల ముందు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే రద్దు చేశాం. లోపభూయిష్టమైన ఆ చట్టాన్ని గత ప్రభుత్వంలో తెచ్చారు. ఎవరికైనా అన్యాయం జరిగితే ఎక్కడా చెప్పుకుండా హైకోర్టుకు మాత్రమే వెళ్లాలని చెప్పారు..ఇది సామాన్యులకు సాధ్యమేనా? ప్రభుత్వంలోని వ్యక్తులకు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అధికారాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. అంటే ప్రజల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. పట్టాదారు పాసుపుస్తకాలపై వారి ఫోటోలు ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై వాళ్లు ఫోటోలు, పేర్లు ముద్రించుకున్నారు. ఎప్పుడైనా ఇలా జరిగిందా? వాళ్లు అడిగిన భూములు ఇవ్వకపోతే 22 ఏలో పెట్టారు. కక్ష తీర్చుకోవడానికి అన్ని ఆయుధాలు ఉపయోగించారు. అందుకే మళ్లీ సర్వేలు చేసి సమస్యలు లేకుండా ఏడాదిలో పట్టాదారు పుస్తకాలు ఇస్తాం. మనం చేసింది చెప్పుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.

### మాటలు మార్చడమే వారి క్రెడిట్

మాట్లాడితే క్రెడిట్ చోరీ అంటూ అసత్యాలు వల్లిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయానికి గతంలో మన ప్రభుత్వం 2,500 ఎకరాలు కేటాయిస్తే అందులో 500 ఎకరాలు కొట్టేయాలని చూశారు. మనం వచ్చాక మళ్లీ విమానాశ్రయం పనులు పరుగున పెట్టిస్తూ ఈ జూన్‌కు పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. పవిత్రమైన తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారు. పాలు లేకుండానే నెయ్యి తెచ్చారు. దాన్ని కూడా సమర్థించుకుంటున్నారంటే ఏం చేయాలి? అమరావతి రాజధానిగా అభ్యంతరం లేదని అసెంబ్లీలో చెప్పారు. తర్వాత అడుగడుగునా అడ్డం పడ్డారు. 2019లో అధికారంలోకి వచ్చాక 3 రాజధానులు అన్నారు..3 ముక్కలాటాడారు. ఇప్పుడు మళ్లీ మనం రాజధానికి జీవం పోశాం. అమరావతే మనకు రాజధాని. అన్ని ప్రాంతాల అభివృద్ధి ధ్యేయం. కర్నూలులో హైకోర్టు బెంచ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు మళ్లీ ఎక్కడ ముఖ్యమంత్రి ఉంటే అదే రాజధాని అంటున్నారు. రాజకీయాల్లో ఉండేవారికి స్టెబిలిటీ, స్థిరత్వం ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి

వెలిగొండ ప్రాజెక్టుకు నాడు నేనే శంకుస్థాపన చేశాను. కానీ తర్వాత వచ్చిన పాలకులు నిర్లక్ష్యం చేశారు. ఈ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తా. కుప్పంలో హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామా ఆడారు. మరుసటి రోజు గేటు ఎత్తుకుపోయారు. వెలిగొండను కూడా పూర్తి చేయకుండా జాతికి అంకితం చేసినట్లుగా ప్రజలను మోసగించారు. మనం చేసే పనులు ఎంత ముఖ్యమో తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టడం అంతే ముఖ్యం. సోషల్ మీడియా, మీడియాలోనే కాదు...మౌత్ టు మౌత్ కూడా చెప్పాలి. అప్పుడే అందరిలో క్లారిటీ వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమం టీడీపీ విధానం

టీడీపీకి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉంది. ఏ ఊర్లో ఏం చూసినా మనం చేసిన అభివృద్ధే కనబడుతుంది. మనం చేసిన సంక్షేమాన్ని చెబుతారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తున్నాం. సూపర్ 6ను సూపర్ హిట్ చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. తల్లికి వందనం పథకాన్ని ఎంతమంది పిల్లలున్నా అందిస్తున్నాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తున్నాం. దీపం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను ఆదుకుంటుంటున్నాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతున్నాం. ప్రధాని మోదీ కూడా అనంతపురం ఆదర్శవంతమైన జిల్లా అని చెప్పారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

### పనిచేయకపోతే పక్కన పెడతా

డబ్బులతోనే రాజకీయం చేయలేం... నమ్మకం ఉండాలి. డబ్బుతోనే అన్నీ నడుస్తాయనుకుంటే డబ్బులున్న వాళ్లే రాజకీయం చేస్తారు.. మన లాంటి వాళ్లు చేయలేరు. ఏ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం జరిగినా కార్యకర్తలు దానికి బాధ్యత తీసుకోవాలి. డీఎస్సీ నిర్వహణలో ఎన్ని ఇబ్బందులు పెట్టినా అనుకున్న సమయానికే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చాం. 6 వేల పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేశాం. శిక్షణలో వారి స్టైపండ్ కూడా రూ.4,500 నుంచి రూ.12 వేలకు పెంచాం. ప్రజలపై విద్యుత్ భారం తగ్గించాం... మరింతగా తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. కూటమి వచ్చే నాటికి రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. నేడు రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దుతున్నాం. పదవులు తీసుకున్న వారి పనితీరు 3 నెలలకు ఒకసారి చూస్తా... సరిగా చేయకపోతే పక్కనబెట్టి మరొకరికి అవకాశం కల్పిస్తాం. పార్టీలో తీసుకొస్తున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పులు రావాలి. రాబోయే రోజుల్లో అన్ని ఎన్నికల్లో గెలిచేలా నేతలు, కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.







# కాలంతో పాటు మారాలి

- మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి
- తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు
- దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్
- అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబు
- కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11
- పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది
- గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో మంత్రి లోకేష్
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి శిక్షణ తరగతులను ప్రారంభించిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి.. తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు.. పార్టీ అంటే కమిట్‌మెంట్ ఉంది కాబట్టే పార్టీ కమిటీల్లో బాధ్యత కల్పించాం.. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్.. అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం సీఎం చంద్రబాబు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంట్ కమిటీల వర్క్ షాప్‌ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులకు ఇటీవల నియమించిన 25 పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఈ సమావేశానికి విచ్చేసిన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. పార్టీ అంటే కమిట్‌మెంట్ ఉన్నవారు కనుకనే ఈ రోజు పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించాం. పార్లమెంట్ కమిటీల్లో మొదటిసారి ఎన్నికైన వారు 83శాతం మంది ఉన్నారు. సీనియర్లను, జూనియర్లను నేను సమానంగా గౌరవిస్తాను, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాను. దానికి మీరే నిదర్శనమన్నారు.

## టీడీపీ బలం, బలగం కార్యకర్తలు

దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల ఉన్నాయి. ప్రాంతీయ పార్టీ ఒకసారి ప్రతిపక్షంలోకి వస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటుందో మనం చూశాం. స్వర్గీయ అన్న ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ.. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు ఒక్క తెలుగుదేశానికే సొంతం. మన బలం, బలగం మన కార్యకర్తలు. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో నామినేషన్ వేసేందుకు వెళితే పత్రాలు లాక్కున్నారు. అప్పుడు మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత, మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకుల దాడిలో గాయపడి రక్తమోడుతున్నా చివరి ఓటు పడే వరకు పోలింగ్ బూత్‌లో తెగువ చూపిన మంజులమ్మ, విజయవాడలో వైసీపీ గూండాల దాడిలో కంటిచూపు కోల్పోయినా జై తెలుగుదేశం అని నినదించిన చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టి తమ నాయకుడి పేరు చెప్పమంటే.. జై చంద్రబాబు, జై టీడీపీ అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్

మడమ తిప్పడం, మాట మార్చడం మన బ్లడ్ లోనే లేదు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీ. 1983 నుంచి మనం అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. స్వర్గీయ ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిగా ముందుకు నడిపిస్తున్నారు మన నాయకుడు చంద్రబాబునాయుడు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. ఆయన ఎప్పుడూ ఓ ట్రెండ్ సెట్టర్. 75 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా పనిచేస్తున్నారు. ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు సేవ చేయాలని నిత్యం ఆలోచించే వ్యక్తి చంద్రబాబు అని మంత్రి లోకేష్ అన్నారు.

## కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11

చంద్రబాబు ముందుచూపుతో మనల్ని నడిపిస్తున్నారు. 1995లో ఐటీ తీసుకువచ్చినప్పుడు ఆనాటి పాలకులు ఎగతాళి చేశారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అన్నారు. ఈరోజు సైబరాబాద్‌ను చూస్తే ఆయన విజన్ అర్థమవుతుంది. మీ కుటుంబాల్లోనే కనీసం 50శాతం మంది ఆ ఐటీ వల్లే బాగు పడ్డారు. నేడు అనేకపరిశ్రమలు ఏపీకి వస్తున్నాయంటే కారణం చంద్రబాబునాయుడు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. మన నాయకుడు సంక్షేమం, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే.. టీం 11 కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు అని మంత్రి లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటున్నాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్నాం. కేవలం పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అండగా నిలిచాం. యువగళం కింద రూ.20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషిచేస్తున్నాం. ప్రతిపక్ష పార్టీ 200 కేసులు వేసినా కూటమి ప్రభుత్వంలో 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తిచేసి 16వేల మందికి టీచర్ ఉద్యోగాలు కల్పించాం. 6వేల మందిని పోలీస్ కానిస్టేబుల్స్‌గా నియమించాం. పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకువస్తున్నాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు ఒక్క ఏపీకే వస్తున్నాయి. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రూ.2వేల కోట్లు ఖర్చు చేశాం. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలుచేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

## చేసిన పనులు చెప్పుకోవాలి

చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. అసలు ఏపీలో పెన్షన్‌ను మొదట అమలుచేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు రూ.30తో పెన్షన్ ప్రారంభించారు.

- (మిగతా వివరాలు 4లో)







# కాలంతో పాటు మారాలి

(3వ పేజీ తరువాయి)

ఆ పెన్షన్ 2014లో రూ.200గా ఉంది. చాలీచాలని రూ.200 పెన్షన్‌ను మన ప్రభుత్వం వెయ్యికి పెంచింది. 2019 ఎన్నికల ముందు హామీ ఇవ్వకపోయినా రూ.వెయ్యి పెన్షన్‌ను రూ.2వేలకి పెంచాం. గత ప్రభుత్వం రూ. వెయ్యి పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకుంది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి పెన్షన్ పెంచి రూ.4వేలు చేశాం. ఇవన్నీ ప్రజలకు వివరించాలి. మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనులు చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## గ్రామపార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలి

మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలని నేను కోరుకుంటున్నాను. పార్టీలో సంస్కరణల కోసం కృషిచేస్తున్నా. ప్రతి పార్టీ పదవికి టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదించాను. అది నాకు కూడా వర్తిస్తుంది. ఒక వ్యక్తి ఒకే పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. అతను ప్రమోట్ కావాలి. సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎందుకు పొలిట్‌బ్యూరో వరకు రాకూడదని నేను పార్టీలో మాట్లాడాను. ఇది మన పార్టీ, మన కుటుంబం. జిల్లా పార్టీ కమిటీల స్థానంలో పార్లమెంట్ పార్టీ కమిటీ తీసుకువచ్చేందుకు నాకు 18 నెలల సమయం పట్టింది. పొలిట్‌బ్యూరోలో పోరాడాను. నమ్మిన సిద్ధాంతాల కోసం మనం వందసార్లయినా పోరాడాలని మంత్రి లోకేష్ అన్నారు

## యువతను ప్రోత్సహించాలి

గత మహానాడులో మనం ఆరు శాసనాలను తీర్మానించుకున్నాం. అందులో మొదటి శాసనం కార్యకర్తలే అధినేత.. కార్యకర్తలను అందరూ గౌరవించాలి. ఆప్యాయంగా పలకరించాలి. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి. రెండోది యువగళం.. యువత రాజకీయాల్లోకి రావాలి. అన్ని కమిటీల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ ఎంతోమంది యువకులు, బాగా చదువుకున్న వారికి అవకాశం ఇచ్చి గెలిపించారు. వారు కూడా పార్టీకి అనేక సేవలు అందించారు. యువతను కూడా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది. మూడో శాసనం పేదల సేవలో-సామాజిక న్యాయం..ఈరోజు



మనం చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు పేదరికం లేని సమాజం కోసమే. తల్లికి వందనం, పెన్షన్, స్త్రీ శక్తి, దీపం పథకం, పీ-4 కార్యక్రమం.. ఇవన్నీ పేదరికం లేని సమాజం కోసమే చేస్తున్నాం. అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. నాలుగోది స్త్రీ శక్తి.. మహిళలను రాజకీయాల్లో ప్రోత్సహించాలని తొలి అడుగు వేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. పార్టీ పదవుల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి. మహిళలను కించపరిచే పదాలను విడనాడాలి. పార్టీలో మహిళలను గౌరవించాలి. ఐదోది అన్నదాతకు అండగా.. రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. గతేడాది పంటలకు గిట్టుబాటు ధర లేకపోతే రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేశాం. సప్లై-డిమాండ్‌కు అనుగుణంగా ఏయే పంటలు వేయాలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. దీంతో ఎప్పుడూ లేనివిధంగా మిరప ధర రికార్డు స్థాయిలో ఉంది. అన్నదాతకు కష్టం వస్తే మనం అండగా నిలవాలి. ఆరోది తెలుగుజాతి విశ్వఖ్యాతి.. తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ. ప్రపంచంలో ఏ రంగం చూసినా తెలుగువారు నెం.1గా ఉండే విధంగా మనం కృషి చేయాలి. అదే మన లక్ష్యం. పార్టీలో నిర్ణయాలు తీసుకునే సమయంలో ఈ ఆరు శాసనాలు పాటించాలని మంత్రి లోకేష్ అన్నారు.

## పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

పార్టీ సొంతిల్లు,ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. పార్టీ కార్యాలయానికి సమయం కేటాయించాలి.సీఎం చంద్రబాబుకి ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికోసారి పార్టీ కార్యాలయానికి వస్తున్నారు. కార్యకర్తలను కలుస్తున్నారు. శిక్షణ తరగతుల కార్యక్రమాలకు కూడా చంద్రబాబు హాజరవుతున్నారు.అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నా.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది.కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు,పవనన్న కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. పోలవరం పనులు పరిగెడుతున్నాయి. విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. రైల్వేజోన్ ఏర్పాటుచేసుకున్నాం. త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకువస్తాం. కేంద్ర సహకారం లేకపోతే మనం అనుకున్న కార్యక్రమాలు చేయలేం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

## ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి

పార్టీ నేతలు అలక వీడాలి. ప్రతిపక్షంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మన నాయకులపై అక్రమ కేసులు నమోదు చేశారు. అలక వల్ల మనం నష్టపోతాం. ఏదైనా ఉంటే పార్టీలో పోరాడాలి. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలి, కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పవనన్నచెప్పారు. కూటమి అంటే మూడు పార్టీల కలయిక. చిన్న చిన్న సమస్యలు ఉంటాయి. వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి. మనకు విడాకులు లేవు, క్రాస్ ఫైర్స్ లేవు, కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి. మన మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తుంది. అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## పదవిని బాధ్యతగా స్వీకరించాలి

వ్యక్తులు శాశ్వతం కాదు.. తెలుగుదేశం పార్టీ శాశ్వతం. ఒక వ్యవస్థ కింద మనం అందరం నడుచుకోవాలి. పార్టీ వ్యవస్థను బలోపేతం చేసేందుకే మేం ఉన్నాం. అందరికీ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. ఇది నిరంతర ప్రక్రియ. చాలా మంది మొదటిసారి పార్లమెంట్ కమిటీలకు ఎన్నికయ్యారు. వారికి శిక్షణ చాలా ముఖ్యం. పార్టీ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఒక కార్యకర్తగా పనిచేస్తున్నా. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పనిచేసే వారిని గుర్తిస్తున్నాం. మై టీడీపీ యాప్ ను అందరూ వినియోగించాలి. మై టీడీపీ యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నాం. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలుచేయాలి. పదవిని బాధ్యతగా స్వీకరించాలని, అందరం కలిసికట్టుగా ముందుకు వెళదామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు. ఈ వర్క్ షాప్‌ను కలిసికట్టుగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి లోకేష్ విద్యార్థిలా మారి శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణ తరగతుల్లో వెనుక కూర్చొని పాఠాలు విన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు.

## స్వయంగా ఆహ్వానం పలికిన మంత్రి లోకేష్

అంతకుముందు వర్క్ షాప్‌లో పాల్గొనేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన పార్లమెంటరీ పార్టీ కమిటీ సభ్యులకు మంత్రి లోకేష్ స్వయంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఫొటోలు దిగారు. మరోవైపు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుక నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ సీనియర్ నేతలు, జోనల్ కోఆర్డినేటర్లు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



చైతన్యరథం



## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం...

# పడగొట్టినవి నిలబెడదాం

- ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా రాయలసీమ
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- 10 జిల్లాల్లో 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): గ్లోబల్ మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్రబిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... చాలా వరకు ప్రాజెక్టులను పెండింగులో పెట్టేసిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను కేటాయిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకు పోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు.

గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభి వృద్ధి చేయాల్సిఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని సీఎంకు అధికారు లు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాల్వ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం-వంశ ధార నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాజెక్టులను ప్రాధాన్యతలవారీగా నిర్మాణంచేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

### ప్రపంచంలో అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా రాయలసీమ

ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించి నట్టు మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41లక్షల హెక్టార్లకు విస్త రించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని...ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురంజిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యానక్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యానరంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని.. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్, తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పోర్టులు, ఆర్ అండ్ బి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:

వెలిగొండ ప్రాజెక్ట్, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, పాలేరు రిజర్వాయర్, మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్, శ్రీ బాలాజీ రిజర్వాయర్, కుప్పం బ్రాంచ్ కెనాల్, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరుపాడు-మెర్లపాక ఎస్ఎస్ఎల్సీ, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం,జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,కడప,కోడూరు వరకు గాలేరు-నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు, పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు, ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి.

# ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మకం

- ఏపీ మత్స్య, వ్యవసాయరంగాలకు ఎంతో ప్రయోజనం
- మంత్రి నారా లోకేష్ హర్షం

అమరావతి (చైతన్యరథం): ఇండియా - యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్వాగతించారు. భారతదేశ ప్రపంచ వాణిజ్య చరిత్రలో ఇది ఒక కొత్త అధ్యాయం, ఒక పెద్ద ముందడుగుగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఈ ఒప్పందం.. భారత పరిశ్రమలను అత్యంత వేగవంతంగా ప్రపంచ మార్కెట్లకు అనుసంధానించే వ్యూహాత్మక విజయం. ఈయూ మార్కెట్లకు ప్రాధాన్యతతో కూడిన ప్రవేశం వల్ల ఏపీలోని మత్స్య, వ్యవసాయ ఉత్పత్తుల వంటి అనేక రంగాలకు తక్షణ ప్రయోజనం కలుగుతుంది. ఈ ఒప్పందం ద్వారా 75 బిలియన్ డాలర్ల ఎగుమతుల మార్కెట్‌కు బాటలు పడతాయి. తద్వారా ఎంఎస్ఎంఈలు, మహిళలు, చేతివృత్తులవారు, యువత, నిపుణులకు పెద్దఎత్తున ప్రోత్సాహం లభిస్తుంది.

ఇండియా-ఈయూ శిఖరాగ్ర సమావేశంలో ఈ చారిత్రాత్మక మైలురాయి ఒప్పందం కుదరటంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయన్‌లకు మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.



# నాయకులతో కలిసి చివరి వరసలో కూర్చుని..

## - టీడీపీ పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్‌షాప్‌నకు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్ షాప్ జరిగింది. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఒక్కో పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్లకు కలిపి 1050 మంది వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. పార్టీ విధానాలు, ఆలోచనలు, సిద్ధాంతాలపై నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ఆలోచనలు వివరించారు. కార్యకర్తే అధినేత అనే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి అంతా పని చేయాలని నాయకులకు సీఎం సూచించారు. వర్క్ షాప్‌నకు హాజరైన చంద్రబాబు సాధారణ కార్యకర్తలా సమావేశ మందిరంలో చివర్లో కూర్చోవటం విశేషం.















# శిక్షణ తరగతుల్లో విద్యార్థిలా మంత్రి లోకేష్

## - ప్రతినిధులకు స్వయంగా ఆహ్వానం - అందరితో కలిసి ఫొటోలు దిగిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్టీ పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తన హోదాను పక్కన బెట్టి ఒక విద్యార్థిలా పాల్గొన్నారు. తొలుత ఉదయం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్ సాయంత్రం వరకు కార్యాలయంలోనే ఉన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థిలా మారి శిక్షణ తరగతులకు హాజరై వెనుక వరుసలో కూర్చొని సీనియన్ నేతలు చెప్పిన అంశాలను శ్రద్ధగా ఆలకించారు. అంతకుముందు వర్క్ షాప్‌లో పాల్గొనేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన పార్లమెంటరీ పార్టీ కమిటీ సభ్యులకు మంత్రి లోకేష్ స్వయంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఫొటోలు దిగారు.















# బ్రిటీష్ వాళ్లు దేశాన్ని దోచుకుంటే..

# జగన్‌రెడ్డి రీ-సర్వేతో రాష్ట్రాన్ని దోచుకున్నాడు

**ధర్మాన లేఖపై విచారణ జరిపితే శిక్ష ఖాయం - టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం**

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక అత్యంత దుర్మార్గమైన చట్టమని, దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బలిపీఠం ఎక్కించిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసిం దని, దీనిపై మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గుచేటని మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీతి ఆయోగ్ మహారాష్ట్ర మోడల్‌ను అధ్యయనం చేయమని చెబితే వైసీపీ ప్రభుత్వం దానికి పూర్తిగా విరుద్ధంగా ప్రజల హక్కులను హరించే సెక్షన్లను చేర్చింది. కేంద్రం 'ప్రభుత్వ అధికారులను' నియమించమంటే వైసీపీ మాత్రం 'ఏ వ్యక్తినైనా' నియమించవచ్చు అనే పదాన్ని చేర్చి తమ పార్టీకి అనుకూలంగా ఉండే రిటైర్డ్ అధికారులను కీలక పోస్టుల్లో కూర్చోబెట్టింది. భూ వివాదాల పరిష్కారానికి దశాబ్దాలుగా ఉన్న సివిల్ కోర్టుల అధికారాన్ని ఈ చట్టం తొలగించింది. ఒక సామాన్య రైతు తన భూమి కోసం జిల్లా కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేసి, నేరుగా హైకోర్టుకు వెళ్లాలని నిబంధన పెట్టడం పేద రైతులకు ఉరితాడు వేయడమనని విమర్శించారు. సర్వాధికారాలను ప్రభుత్వం నియమించే టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ చేతుల్లో పెట్టారు. రిటైర్డ్ ఆర్డీవోలను ఈ పోస్టుల్లో నియమించి, వారి సంతృప్తి మేరకు యజమాన్యాన్ని నిర్ణ యించేలా చట్టం చేశారు. మీ భూమిపై ఎవరైనా దొంగ ఫిర్యాదు చేస్తే 15 రోజుల్లోగా మీరు టీఆర్వో దగ్గర నిరూపించుకోకపోతే ఆ ఆస్తి మీది కాకుండా పోతుంది. భూ యజమానుల వద్ద ఉండే ఒరిజినల్ డాక్యుమెంట్లకు విలువ లేకుండా చేసి, కేవలం ఆన్‌లైన్ రికార్డులే ప్రామాణికమని చెప్పడం వెనుక భూములను కబళించే భారీ కుట్ర ఉంది. జగన్ ప్రభుత్వ హయాంలో రీ-సర్వే పేరుతో లక్షలాది ఎకరాలను 22ఏ (వివాదాస్పద భూములు) జాబితాలో చేర్చారు.

**ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే ఎన్నో అక్రమాలు**

సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు మద్రిపల్లి, వర్లపల్లి వంటి గ్రామాల్లో వేల ఎకరాలను వివాదాల్లోకి నెట్టారు. ఫలితంగా నలుగురు తహసీల్దా ర్లు సస్పెండ్ అయ్యారు. ప్రజల సొమ్ము రూ.700 కోట్లు కేవలం సర్వే రాళ్లపై, పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలు వేసుకోవడానికే తగలేశారు. పొదలకూరు మండలంలోని మద్రిపల్లి గ్రామంలో 2023లో జరిగిన రీ-సర్వేలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇక్కడ దాదాపు 566 ఎకరాల భూమిని వివాదాల్లోకి నెట్టారని పేర్కొన్నారు. ఈ గ్రామంలోని ఎఫ్ఎల్ఎమ్ నెంబర్ల మార్పు వల్ల వందలాది మంది రైతులకు తమ సొంత భూములపై హక్కులు లేకుండా చేశారని అన్నారు. పొదలకూరు మండలం అప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సొంత మండలం అని, ఆయన కనుసన్నల్లోనే ఈ భూ దోపిడీ జరిగిందని మండిపడ్డారు. వర్లపల్లి గ్రామంలో



445 మంది రైతులకు సంబంధించిన 254 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా '22ఏ' (నిషేధిత జాబితా)లో పెట్టారు. ఒకే కుటుంబానికి చెందిన 57 ఎకరాల భూమిపై తప్పుడు రికార్డులు సృష్టించారని, ఒక్కొక్క రైతుకు ఉన్న 3.25 సెంట్లు, 25 సెంట్ల వంటి చిన్న చిన్న కమతాలను కూడా వదల కుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. పొదలకూరు మండలం లో జరిగిన ఈ అన్యాయాలపై కూటమి ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందని సోమిరెడ్డి తెలిపారు. జాయింట్ కలెక్టర్ ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి మహందపురం, వెలిగంటిపాడు వంటి గ్రామాల్లోని భూ సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని చెప్పారు. నీతి ఆయోగ్ సూచించిన ముసాయిదాను కాదని వైసీపీ నేతల ప్రయోజనాల కోసం చట్టాన్ని మార్చివేసినా, ఇప్పుడు మళ్లీ నీతి ఆయోగ్ పేరు చెప్పి సమర్థించుకోవడం సరికాదని మండిప డ్డారు. ధర్మాన ప్రజల ఆస్తి హక్కులను హరించే ఇలాంటి దుర్మా ర్గమైన చట్టాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు.

**ధర్మాన లేఖపై విచారణ జరిపితే శిక్ష ఖాయం**

ధర్మాన రాసిన లేఖపై కేంద్రం లోతుగా విచారణ జరిపితే వైసీపీ హయాంలో జరిగిన భూ అక్రమాలు, చేసిన పాపాలకు వారు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రీ-సర్వే ను తామే కనిపెట్టామని, మిగిలిన రాష్ట్రాలు తమను అనుసరి స్తున్నాయని జగన్ చెప్పడం పచ్చి అబద్ధమని, వాస్తవానికి 2017 లోనే టీడీపీ హయాంలో దీనికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. రీ-సర్వే పేరుతో 700 కోట్లు ప్రజాధనాన్ని కేవలం ప్రచారం కోసం (బొమ్మల కోసం) తగలేశారని విమర్శించారు. సివిల్ కోర్టులను కాదని, రిటైర్డ్ అధికారుల చేతిలో ప్రజల ఆస్తుల నిర్ణయాధికారాన్ని పెట్టడం జగన్ చేసిన పెద్ద పాపమని అన్నారు. జగన్ హయాంలో పనిచేసిన అధికారులు ఆయన చెప్పిన తప్పుడు పనులు చేసి ఇప్పుడు సస్పెండ్ అవుతున్నారని పేర్కొన్నారు. భూ రికార్డుల ఒరిజినల్ పత్రాలు యజమానులకు ఇవ్వకుండా, వాటిని ఏదో ప్రైవేట్ కంపెనీ ద్వారా అమెరికా సర్వర్లలో దాచాలనే ఆలోచన వెనుక ఉన్న అంతరార్థం ఏంటని ప్రశ్నించారు. ధర్మాన..మీరు తెచ్చిన చట్టం ఎంత దారుణంగా ఉందో మా నియోజకవర్గంలోకి వచ్చి చూడండి. కేవలం ఒకే ఒక్క మండలంలో మూడు గ్రామాల్లో కలిపి 1,073 ఎకరాలను వివాదాల్లోకి నెట్టారు. ఇది కాకుండా మహందపురం వంటి గ్రామాల్లో జరిగిన అన్యాయాలు వేరే ఉన్నా యి. ఇంత ఘోరమైన అక్రమాలు చేసి కూడా ఇంకా ఈ చట్టాన్ని మీరు సమర్థించుకోవడం చూస్తుంటే జనం నవ్వుకుంటున్నారని హితవుపలికారు.

# నవశకానికి నాంది యువగళం

- పాదయాత్రకు మూడేళ్లు పూర్తి
- మొక్కు తీర్చుకున్న శాప్‌చైర్మన్ రవినాయుడు



చిత్తూరు (చైతన్యరథం): లోకేష్ యువగళం పాద యాత్రకు మంగళవారంతో మూడేళ్లు పూర్తయిన సంద ర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మొక్కు తీర్చుకు న్నారు. కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి అఖిలాండం వద్ద టెంపుల్ చైర్మన్ మణినాయుడు, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, యువగళం టీంతో కలిసి 226 కొబ్బరికాయలు కొబ్బరికాయలు కొట్టారు. వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీర్వాదంతో నే పాదయాత్ర పూర్తయింది..పాదయాత్రలో తనను తాను లోకేష్ ప్రజా నాయకుడిగా మలచుకున్నారు. గత ఐదేళ్ల పాలనలో అనేక అగ్నిపరీక్షలు ఎదుర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో ఏకతాటిపై పార్టీని నడిపించి కార్యకర్తల్లో ధైర్యం నింపారు. యువగళం ఒక నవ శకానికి నాంది పలికిందని ప్రశంసించారు. యువగళంలో ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీని పూర్తి చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐరాల మండలం అధ్యక్షుడు హరిబాబు, కాపు కార్పొ రేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, ప్రకాష్, తెలుగు యువత అధ్య క్షులు కృష్ణ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు త్యాగరాజు, కొట్టే హేమంత్ రాయల్, శ్రీధర్, బాబి, ధనంజయ నాయుడు, ఎల్లప్ప, శరవణ, మధు, యువగళం వాలంటర్స్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నెల్లూరులో యువగళం.. ప్రజాగళం ర్యాలీ

**జనసంద్రంతో కిక్కిరిసిన రోడ్లు - కదం తొక్కిన నాయకులు, కార్యకర్తలు**



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మంగళవారం యువగళం..ప్రజాగళం ర్యాలీ వేలాది మందితో జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ జెడ్.శివప్రసాద్, నగర ఇన్‌ఛార్జ్ మేయర్ పోలువైన రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. యువనేత నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభించి నేటికీ మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఇంత పెద్ద ర్యాలీని చేపట్టడం చాలా గొప్ప విషయమని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశంసించారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో భారీ పెట్టు బడులను ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. లోకేష్ చెపట్టిన యువగళం పాదయాత్ర భారతదేశ రాజకీయాలలో ఓ పెను సంచలనమని బీద రవిచంద్ర అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకి ఒక గేమ్ ఛేంజర్. .యువగళం పాదయాత్ర ఈ రాష్ట్ర రాజకీయాలని సమూలంగా మార్చిందని గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, కో క్లస్టర్ ఇన్‌చార్జులు, కార్పొరేటర్లు, టీడీపీ డివిజ న్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా రాజధాని గ్రామాల్లో అభివృద్ధి పనులు

**- గ్రామసభల్లో మంత్రి నారాయణ**



అమరావతి (చైతన్యరథం): రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఇతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రాజధాని గ్రామాల అభివృద్ధిపై మంగళవారం గ్రామ సభల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి బోరుపాలెం, అబ్బరాజు పాలెం, రాయపూడి గ్రామాల్లో స్థానికులతో సమావేశాలు నిర్వహించారు. గ్రామసభల్లో ప్రజల అభిప్రాయాలను మంత్రి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో పలువురు రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతి నిర్మాణంతో సమానంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామ న్నారు. బోరుపాలెంలో రూ.13.75 కోట్లు, అబ్బరాజు పాలెం లో రూ.7.9 కోట్లు, రాయపూడిలో రూ.22.12 కోట్లతో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, స్ట్రీట్ లైట్లు వంటి వసతుల కల్పనకు సీఆర్డీఏ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. 2014-19 లో అమరావతి నిర్మాణానికి రూ.48,000 కోట్లతో టెండర్లు పిలిచాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడుముక్కలాట ఆడింది. అమరావతిలో నిర్మాణపనులను ఎక్కడికక్కడ నిలిపివేసింది. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో న్యాయపరమైన సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నాం. గత ఏడాది వర్షాలు ఎక్కువగా ఉండటంతో పనులు కొంచెం నెమ్మదిగా జరిగాయి. ప్రస్తుతం అమరావతి నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. వచ్చే వర్షాకాలం నాటికి అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# పార్టీకి జిల్లా అధ్యక్షులే సైన్యాధిపతులు

- **2029లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
- **మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
- **టీడీపీ శిక్షణ తరగతులలో ప్రసంగం**

మంగళగిరి (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పని చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అధ్యక్షుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. పార్టీకి క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే కార్యకర్తలే బలం. పార్టీ బలోపేతం కోసం జిల్లా స్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాలి. ప్రతి జిల్లా అధ్యక్షుడు పార్టీకి ఒక సైన్యాధిపతి లాంటి వాడు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు వెళ్లాలని సూచిం చారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టే శక్తి చంద్రబాబుకే ఉంది. రాష్ట్రానికి ఆయన నాయకత్వం ఎంత అవసరమో ప్రజలే గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.

**మంత్రి లోకేష్ పనితీరు ప్రశంసనీయం**

మంత్రి నారా లోకేష్ పనితీరు ప్రజల్లో విశేష ఆదరణ పొం దుతోందని తెలిపారు. యువ నాయకుడిగా లోకేష్ ఆధునిక ఆలో చనలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు అని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణం..వారి సంక్షేమం పార్టీకి ఎప్పుడూ ప్రథమ ప్రాధాన్యతేనని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కుటుంబసభ్యుల్లా చూసుకునే పార్టీ తెలుగు దేశం. కార్యకర్తల సమస్యలను జిల్లా అధ్యక్షులు వెంటనే గుర్తించి పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలి. పార్టీ నిర్ణయాలను కిందిస్థాయి వరకు



సమర్థంగా తీసుకెళ్లాలని సూచించారు. 2029 ఎన్నికలు లక్ష్యంగా ప్రతి బూత్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు, శిక్షణా తరగతుల నిర్వాహకులు పాల్గొన్నారు.

# విజయవాడలో యువగళం సంబరాలు

- **కార్మికులకు అండగా 70 ఆటోల పంపిణీ**
- **పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్, కేశినేని**
- **గొట్టిముక్కల ఆధ్వర్యంలో కార్యక్రమం**



విజయవాడ(చైతన్యరథం): యువగళం పాదయాత్ర మూడో వార్షికోత్సవం సందర్భంగా కేవలం సంబరాలు మాత్రమే కాకుండా కార్మిక కుటుంబాలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో 70 ఆటోలను పంపిణీ చేస్తున్నామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. స్థానిక బీఆర్టీఎస్ రోడ్డు శారద కాలేజ్ వద్ద విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్మిక సోదరులకు ఆటోలు అందజేశారు. ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటూ వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఆటోలు అందించడం జరుగుతుందన్నా రు. 3132 కిలోమీటర్లు, 226 రోజుల పాటు సాగిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సుదీర్ఘ పాదయాత్ర రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చిందన్నారు. రాష్ట్రానికి గూగుల్ సంస్థలాంటి పెట్టుబడులు రావడానికి ఆయన కృషే కారణమని పేర్కొన్నారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికుల సమస్యలను చేర్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్మికులకు ఇన్సూరెన్స్, తక్కువ వడ్డీకి రుణాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

**విజయవాడలో పాదయాత్ర ఒక చరిత్ర: కేశినేని**

పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా రఘురామరాజు, మంత్రి వాసం శెట్టి సుభాష్ వంటి ఎంతోమంది యువకులు రాజకీయాల్లోకి వచ్చి నేడు కీలక పదవుల్లో ఉన్నారు. గత ప్రభుత్వం పాదయాత్రను అడ్డుకోవడానికి అనేక ఆటంకాలు కల్పించినా, కేసులు పెట్టినా మంత్రి లోకేష్ వెనకడుగు వేయలేదని తెలిపారు. విజయవాడ నగరంలో పాదయాత్ర ప్రవేశించినప్పుడు ప్రజల నుంచి అపూర్వ మైన స్పందన ఒక చరిత్రగా నిలిచిపోతుందని కొనియాడారు. గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో కార్మికుల కష్టాలను గుర్తించి ప్రతి ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయమన్నారు. ఆటో కార్మికులకు ఆర్థికంగా అండగా ఉండాలని ఆటోలు అందించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ బాషా, దూదేకుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగూల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా ఎల్డీఎమ్ కే.ప్రియాంక, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సీనియర్ మేనేజర్ సీహెచ్.సత్య కరుణ పాల్గొన్నారు.

# ఉన్నత ఉద్యోగాల్లో బీసీ బిడ్డలు..కూటమి లక్ష్యం

- **త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్**
- **బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తాం**
- **బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
- **గొల్లపూడిలో సివిల్స్ శిక్షణ కేంద్రం పరిశీలన**
- **అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేత**



విజయవాడ(చైతన్యరథం): ఉన్నత ఉద్యోగాల్లో బీసీ బిడ్డలు స్థిరపడి పాలనలో కీలక భూమిక పోషించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందజేస్తున్నామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడి బీసీ భవన్‌లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్బంగా బీసీ అభ్యర్థులకు వివిధ సబ్జెక్టులకు చెందిన 43 రకాల మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. 16,457 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగానే బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆఫ్‌లైన్ కోచింగ్ ప్రారంభించాం. ఇంటి వద్ద ఉండే మహిళలకు, పార్ట్ టైమ్ ఉద్యోగం చేసుకునే బీసీ అభ్యర్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ కూడా నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. గతేడాది ఉచిత సివిల్స్ కోచింగ్ కూడా నిర్వహించామన్నారు. సివిల్స్ కోచింగ్ తీసుకున్నవారిలో పలువురు గ్రూప్ -1, రైల్వే, బ్యాంకులు వంటి రంగాల్లోనూ ఉద్యోగాలు సాధించారన్నారు. గతేడాది మాదిరిగా ఈ ఏడాది కూడా 100 మంది బీసీ అభ్యర్థులకు ఉచిత సివిల్స్ కోచింగ్ అందజేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో 700 మంది పాల్గొనగా, వారిలో 100 మంది అర్హత సాధించారు. సౌకర్యాలను వినియోగించుకుని బీసీ అభ్యర్థులు ఐఏఎస్‌లుగా ఎంపికవ్వాలని సూచించారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రానుందని, ఈ పోటీ పరీక్షకు కూడా ఉచిత కోచింగ్ అందజే యనున్నట్లు తెలిపారు. అనంతరం శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున. ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు ఎం.ఈశ్వరరావు, పేరేపి ఈశ్వర్ పాల్గొన్నారు.

# చారిత్రాత్మకం యువగళం పాదయాత్ర

**- రాష్ట్ర చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసిన లోకేష్**

**- మంత్రులు ఆనం, డోలా, కొల్లు శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా సాగిన నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మూడేళ్ల సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణం. ప్రజల స్వరం వినిపించేందుకు, యువత ఆశయాలను ప్రతిబింబించేందుకు ప్రారంభమైన యువగళం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను చూపింది. ఆశయం, అభివృద్ధి సంకల్పానికి ప్రతీకగా నిలిచిన ఈ పాదయాత్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది వేసింది. గ్రామ గ్రామానికీ ప్రజల సమస్యలను చేరువ చేసి పరిష్కార మార్గాలపై స్పష్టమైన దృష్టిని అందించిన ఉద్యమం యువగళం. యువతను ఉత్తేజపరిచి, ప్రజల్లో భవిష్యత్తుపై నమ్మకం నింపిన చారిత్రాత్మక పాదయాత్రగా యువగళం నిలిచిందని ప్రశంసించారు.

**మంత్రి డోలా శుభాకాంక్షలు**

యువగళం మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటనలో లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకుని 226 రోజులు 3,132 కిలోమీటర్లు సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకుంది. రాష్ట్రంలో జగనాశుర పాలన అంతానికి ఎక్కుపెట్టిన ప్రజాగళం నారా లోకేశ్ యువగళం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రపై యువగళం చెరిగిపోని ముద్ర వేసింది. కూటమి చారిత్రాత్మక గెలుపుకు యువగళం నాంది పలికింది. వైసీపీ అరాచక పాలనను అంతం చేసి కూటమిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన యువగళం: మంత్రి కొల్లు**

రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన యువగళం నవ శకానికి నాంది పలికింది. లోకేష్ పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో సువరాధ్యాయం. వైసీపీ అరాచకాలను, అకృత్యాలను, దాడులను ఎదురొడ్డి ప్రజల కోసం ప్రజలతో యువగళం ప్రయాణం ఒక చరిత్ర. యువగళంతో ప్రజా గళాన్ని వినిపించి, నిరంకుశ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించారు. ప్రజా దేవుళ్ల ఆశీర్వాదంతో యువగళం దిగ్విజయమైనది. యువగళం పాదయాత్రతో ప్రజా సమస్యలను తెలుసుకుని అధికారంలోకి రాగానే హామీ మేరకు అమలు చేసిన ఘనత లోకేష్‌దే. యువగళం పాదయాత్రతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

**యువగళం పాదయాత్ర చారిత్రాత్మక ఘట్టం: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యువనేత నారా లోకేష్‌కు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ప్రజా సమ స్యలు తెలుసుకునేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయా త్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక ఘట్టం. వైసీపీ అరాచక, ప్రజాకంటక పాలనకు వ్యతిరేకంగా ప్రజల తరపున విప్పిన తొలి గళంగా నిలిచింది. యువ తకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు నేనున్నాంటూ భరోసా నింపి ప్రజల హృదయాల్లో నిలిచారు. పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం, సామాన్య ప్రజల్లో యువగళం పాదయాత్ర విశ్వాసాన్ని నింపింది. ప్రజలతో మమేకమై చేపట్టిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మైలు రాయిగా నిలిచింది.. కూటమి అఖండ విజయానికి బలమైన పునాది వేసిందని ప్రశంసించారు.

# కొత్త కార్మిక చట్టాలపై అపోహలు తొలగించాలి

**- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



విజయవాడ (చైతన్యరథం): కేంద్రం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలు భారతదేశ కార్మిక రంగంలో కీలకమైన సంస్కరణలుగా మారనున్నాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కార్మిక చట్టాలు, ఇతర కీలక అంశాలపై విజయవాడలో నిర్వహిస్తున్న 3వ ప్రాంతీయ సదస్సుకు మంగళవారం హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు. గోవా, జైపూర్‌లో నిర్వహించిన ప్రాంతీయ సదస్సులకు కొనసాగింపుగా మూడో సదస్సు విజయవాడలో జరుగుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్‌ల ప్రధాన లక్ష్యమని వివరించారు. టెక్నాలజీ ఆధారిత పాలన ద్వారా పారదర్శకత, వేగవంతమైన సేవలు సాధ్యమవుతాయన్నారు. మహిళల భాగస్వామ్యం పెంపు, పని ప్రదేశాల్లో భద్రత, సమాన అవకాశాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కొత్త కార్మిక చట్టాల అమలుకు ఐటీ ఆధారిత డిజిటల్ సిస్టమ్స్, ఆన్‌లైన్ మాడ్యూల్స్ కీలకమని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన, పారదర్శకమైన గ్రీవెన్స్ రెడ్రెసల్ వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. కొత్త లేబర్ కోడ్‌లపై ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు అవసరమని తెలిపారు. కార్మికులు, యజమానుల్లో నమ్మకం పెంపొందించేందుకు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమగ్ర ఆర్థిక అభివృద్ధికి సామాజిక భద్రత, నాణ్యమైన ఆరోగ్య సేవలు మూలస్తంభాలని పేర్కొన్నారు. విశాఖపట్నంలో 50 సీట్ల ఈఎస్ఐసీ మెడికల్ కాలేజ్ మంజూరు ప్రతిపాదనను ప్రస్తావించారు. అమరావతిలో కొత్త ఈఎస్ఐసీ మెడికల్ కాలేజ్, 500 పడకల సెకండరీ కేర్ హాస్పిటల్, 150 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు ప్రతిపాదన గురించి వివరించారు. నెల్లూరు, శ్రీ సిటీ, కర్నూలు, గుంటూరులో ఈఎస్ఐ హాస్పిటల్స్‌కు ఉచితంగా భూమి కేటాయించినట్లు వెల్లడించారు. విజయనగరంలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం ఉత్తరాంధ్రకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఉద్యోగ ప్రదేశాల్లో వైద్య శిబిరాల ద్వారా షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపు జరుగుతోందని తెలిపారు. 2025 మార్చిలో 14.3 లక్షలుగా ఉన్న ఈఎస్ఐ బీమా పొందిన కార్మికుల సంఖ్య 2026 జనవరికి 15.3 లక్షలకు పెరిగిందని వెల్లడించారు. పారదర్శకత కోసం ఈ–ఔషధి పోర్టల్, డిజిటల్ రిఫరల్స్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆతిథ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తరఫున అన్ని రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులకు మరోసారి స్వాగతం తెలిపారు. కృష్ణా నది తీరంలోని కనకదుర్గ ఆలయం, ఉండవల్లి గుహలు వంటి పర్యాటక ప్రాంతాలను సందర్శించాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సదస్సు ఫలప్రదమైన చర్చలతో విజయవంతం కావాలని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనకాపల్లి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు - ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన**



అనకాపల్లి(చైతన్యరథం): స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 30, 31 తేదీల్లో నిర్వహించనున్న 'అనకాపల్లి ఉత్సవ్' ఏర్పా ట్లను ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయకృష్ణన్‌లతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవను సంద ర్శించారు. అక్కడ 'మిషన్ పునర్వనం' కింద రోడ్డు విస్తరణలో తొలగించిన భారీ వృక్షాలను తిరిగి నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ సమావేశాల్లోనే 'అమరావతి' బిల్లు

**- కేంద్రాన్ని కోరాం: టీడీపీపీ నేత లావు**

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఏపీకి చెందిన వివిధ అంశాలపై పార్లమెంట్‌లో చర్చించాలని కేంద్రాన్ని కోరామని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బుధవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష భేటీ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యం కలిగిన మూడు జాతీయ అంశాలతో పాటు రాష్ట్రానికి చెందిన అంశాలపై చర్చించాలని కోరామన్నారు. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు, పదహారేళ్ల పిల్లల పై సోషల్ మీడియా ప్రభావంపై చర్చించాలని విజ్ఞప్తి చేశాం. ప్రధాని, ముఖ్యమంత్రి సహా కీలక నేతలు 30 రోజులపాటు జైల్లో ఉంటే పదవిని కోల్పోయే బిల్లుపైనా చర్చించాలని కోరాం. రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా నిర్ణయించారు. కానీ.. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది. ఏపీ రాజధానిగా అమరాతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఈ సమావేశాల్లోనే తీసుకురావాలని కోరాం. పూర్వోదయ పథకం కింద వీలైనన్ని ఎక్కువ నిధులు రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు ఇవ్వాలని.. నదుల అనుసంధానానికి సహకరించాలని విజ్ఞప్తి చేశాం. పొగాకు కొనుగోళ్ల సమస్యను పరిష్కరించాలని అఖిలపక్ష భేటీలో ప్రస్తావించామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగాకు వాణిజ్యం స్తంభించిపోయిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం ఈ భేటీ నిర్వహించింది. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు.

## రక్షణ చట్టంతోనే బీసీలకు భద్రత, న్యాయం

- **ఆదరణ--3 పథకం సమర్థవంతంగా అమలుపై కసరత్తు**
- **రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవనాల నిర్మాణం చేస్తాం**
- **డీఎస్సీ అభ్యర్థుల కోసం జిల్లాల వారీగా కోచింగ్ సెంటర్లు**
- **రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత**



విజయవాడ (చైతన్యరథం): బీసీల రక్షణ చట్టంతోనే బీసీలకు భద్రత, ఆత్మరక్షణ సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. విజయవాడ శివారు గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ల తో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ బీసీల రక్షణ చట్టం అమలుపై చర్చించడంతోపాటు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు అండగా నిలవడం, గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆదరణ 1,2 పథకాల తరహాలోనే, ఇప్పుడు 'ఆదరణ–3'ను ఏ విధంగా సమర్థవంతంగా అమలు చేయాలనే అంశంపై 39 మంది కార్పొరేషన్ ఛైర్మన్లతో చర్చించామన్నారు.

బీసీలకు 34% రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ల కల్పనపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవన్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద బీసీలకు 20,000 రూపాయల అదనపు సబ్సిడీ అందిస్తామన్నారు. ప్రతి బీసీ బిడ్డను ఎంటర్‌ప్రెన్యూర్‌గా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రతి జిల్లాలో కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 300 మంది విద్యార్థులు వీటి ద్వారా ఎంపిక కావడం విశేషమన్నారు. 'లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ' ద్వారా బీసీ విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో సివిల్స్ లో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామరు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి సవిత పునరుద్ఘాటించారు.

కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అనంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో 'యువగళం' విజయోత్సవ ర్యాలీ

**- మంత్రి నారాయణ పిలుపుతో జన ప్రభంజనం**

**- రూప్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

నెల్లూరు(చైతన్యరథం): రాజకీయాల్లో వ్యూహకర్తగా, అభివృద్ధిలో అపర భగీరథుడిగా పేరుగాంచిన మంత్రి పొంగూరు నారాయణ సత్తా ఏమిటో నెల్లూరు నగరం మరోసారి కళ్లారా చూసింది. యువనేత నారా లోకేష్ చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర నేటికి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు సిటీలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఒక మహా ప్రవాహంలా సాగిం ది. మంత్రి ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను పుణికిపుచ్చుకున్న యువ నేత నారా లోకేష్ వేగం.. దానికి మంత్రి నారాయణ పక్కా కార్యాచరణ తోడవ్వడం తో నెల్లూరు సిటీ అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఈ ర్యాలీలో కార్యకర్తలు సింహపురి సింహం నారాయణ అంటూ నినదించారు. ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చిందని.. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిందని కొనియాడారు. మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరులో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, ముఖ్యంగా రూ.200 కోట్ల తో మున్సిపల్ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చి దిద్దడం, మైనారిటీ విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశా ల నిర్మాణం అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నెల్లూరును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు, డివిజన్ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మంత్రి అభిమానులు పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో అభివృద్ధి కాగితాలకే పరిమితం : కూన రవికుమార్

● జిల్లా పరిషత్‌లో బడ్జెట్ స్థాయి సంఘాల సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే



శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సంఘాల సమావేశం మరియు బడ్జెట్ సమావేశంలో ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత వైసీపీ పాలనలో హౌసింగ్ మరియు పెన్షన్స్‌తో పాటు మిగిలిన అన్ని విభాగాలలో అవినీతి చేశారని కక్షపూరిత ప్రభుత్వం నడిపారని పార్టీ పేరుతో నిజమైన లబ్ధిదారులకు అభివృద్ధి ఫలాలు అందచేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లా అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని, ప్రజల నిధులను దోపిడీ చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగిందని ఆరోపించారు. జిల్లా పరిషత్ నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా సంఘాల నిధుల వినియోగంలో పారదర్శకత లేకపోవడం, అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కావడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, రాబోయే రోజుల్లో జిల్లా పరిషత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని కూన రవికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో నరసన్నపేట ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ, జిల్లా పరిషత్ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫ్లవర్ షో

● ఏర్పాట్లను పరిశీలించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ ఉత్సవాల్లో భాగంగా వీఎంఆర్డీఏ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక ఫ్లవర్ షో ఏర్పాట్లను వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ కె.రమేష్, చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, సీపీవో హరి ప్రసాద్, ఇన్‌ఛార్జ్ డీఎఫ్ఓ వరుణ్ కార్తీక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఫ్లవర్ షో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవాల్లో ఫ్లవర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఫ్లవర్ షోను పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శించే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బెంగళూరు, కలకత్తా సహా ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన వివిధ రకాల అరుదైన పుష్పాలు, ఆకర్షణీయమైన పుష్ప అలంకరణలు, థీమ్ ఆధారిత ఫ్లవర్ డిజైన్లను పరిశీలించారు. పుష్పాల అమరికలో నాణ్యత, కొత్తదనం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సందర్శకుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దీ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

హిరమండలం (చైతన్యరథం): గులుమూరు గ్రామంలో పూరిల్లు దగ్ధమైన ఘటనలో బాధితులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పరామర్శించారు. మంగళవారం వారి కుటుంబానికి బియ్యం బస్తాలతోపాటు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన ఇంటిని మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

# దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువత చేతిలోనే ఉంది

●నిరాశ, నిస్పృహలకు యువత దూరంగా ఉండాలి... విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్



విశాఖపట్నం (చైతన్యరథం): దేశ వారసత్వం, సాంస్కృతిక సంపదను కాపాడుకోవాల్సిన ప్రధాన బాధ్యత యువతపైనే ఉందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ పేర్కొన్నారు. కేంద్ర యువజన మరియు క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు "మేరా యువ భారత్" ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఐదు రోజులపాటు నిర్వహించిన యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ చివరి రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి పాల్గొన్న 37 మంది యువతీ-యువకులతో ఎంపీ శ్రీ భరత్ ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. యువత ఉపాధి అవకాశాలు, సామాజిక పరిస్థితులు, ప్రస్తుత రాజకీయాల్లో యువత భాగస్వామ్యం వంటి అంశాలపై వారు అడిగిన ప్రశ్నలకు ఆయన సవివరంగా సమాధానాలు ఇచ్చారు. అనంతరం శ్రీభరత్ మాట్లాడుతూ... భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడే బాధ్యత యువతదేనని అన్నారు. యువత ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా, వివేకంతో ఎదుర్కోవాలని సూచించారు. తాము ఎంచుకున్న రంగంలో నైపుణ్యాన్ని సాధించి స్థిరపడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవకాశాలను అందిస్తున్నాయని తెలిపారు. మహిళల భద్రత విషయంలో విశాఖపట్నం నగరం దేశంలోనే రెండో స్థానంలో నిలిచిన విషయాన్ని యువతకు వివరించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు నేరుగా మహిళల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయని, దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారత గణనీయంగా పెరిగిందని చెప్పారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా, సామాజిక సేవలు మరియు రాజకీయాల్లో వారి భాగస్వామ్యం కూడా పెరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థినీ--విద్యార్థులకు ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

# సిక్కోలు కీర్తిని చాటేలా ప్రదర్శన ఇచ్చారు : రామ్మోహన్



శ్రీకాకుళం (చైతన్యరథం): దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 77వ రిపబ్లిక్ డే వేడుకల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన రఘుపాత్రుని శ్రీకాంత్ బృందం సాంస్కృతిక ప్రదర్శన చేసింది. మంగళవారం వారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీ అక్బర్ రోడ్డులోని తన నివాసానికి విచ్చేసిన ఈ సిక్కోలు బృందానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. రిపబ్లిక్ డే వేడుకల్లో శ్రీకాకుళం కీర్తిని చాటేలా మంచి ప్రదర్శన ఇచ్చారని కితాబిచ్చారు. తన తరపున పూర్తి సహకారం ఉంటుందని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని వేదికలపై మంచి ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు. రిపబ్లిక్ డే వేడుకల లాంటి ఉన్నతమైన వేదికలో తమ ప్రదర్శనకు అవకాశం లభించేలా పూర్తి తోడ్పాటు అందించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు.. నృత్య శిక్షకుడు రఘుపాత్రుని శ్రీకాంత్ బృందం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రూ.52 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బుద్ధ ప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,088 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద రూ.8,74,71,249 అందచేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 81 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.52,41,102 ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దఎత్తున సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా పేదలు వైద్య ఖర్చుల కోసం ఎల్వోసీలు జారీ చేయడం, లేదంటే రీయింబర్స్మెంట్ కోరుతూ వచ్చే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా ఆమోదిస్తూ సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని



దెందులూరు (చైతన్యరథం): "ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఇతర అనారోగ్య కారణాల వల్ల బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అన్ని విధాల అండగా నిలుస్తున్నామని" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. "నియోజకవర్గంలో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నిత్యం బాధిత కుటుంబాలకు అందజేస్తున్నాం. మంగళవారం ఉదయం దుగ్గిరాల్లోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పెదవేగి మండలం గార్లమడుగు గ్రామానికి చెందిన బలుసు రోజాకి మంజూరైన రూ.70 వేల రూపాయల CMRF చెక్కును, గార్లమడుగు గ్రామానికి చెందిన కన్నిగంటి హరినాథ్ బాబుకి మంజూరైన రూ.41,084 సిఎంఆర్ఎఫ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి వారంతా కృతజ్ఞతలు తెలిపారు. "పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను పలు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలనుంచి వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఆటోల పంపిణీ

**● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో 50 మంది కార్మికులకు పంపిణీ**

**● పాల్గొన్న కార్మిక వాసంశెట్టి సుభాష్, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా, సయ్యద్ రఫీ**



విజయవాడ (చైతన్యరథం): ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో 50 మంది కార్మికులకు ఆటోల పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... గొట్టుముక్కల రఘు రామరాజు ఆధ్వర్యంలో కార్మికుల కోసం 70 మందికి ఆటోలు ఇవ్వడం శు భపరిణామమన్నారు. నేడు 50 ఆటోలు ఇస్తుండగా, ఈనెల 30వ తేదీన బోండా ఉమా పుట్టిన రోజు సందర్భంగా మరో ఇరవై మందికి ఆటోలు అందజేస్తామన్నారు. జగన్ పాదయాత్రలో దొంగ ముద్దులు, దొంగ హామీలుతో ప్రజలను మోసం చేశారు. నేను ఆసమయంలో వైసీపీలోనే ఉన్నాను.. కాబట్టి చెబుతున్నాను. ఎవరు వచ్చినా సరే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీగా హామీలు ఇచ్చేశారు. రెండు వేల మందికి పైగా హామీలు ఇచ్చిన జగన్.. అధికారంలోకి వచ్చాక పదిశాతం హామీలు కూడా నెరవేర్చలేదు. 226 రోజులు పాటు నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రతో రాష్ట్రం ముఖ చిత్రాన్నే మార్చేశారు. రాష్ట్రంలో ఉన్న యువత కష్టాలను, ప్రజలు బాధలను నారా లోకేష్ తెలుసుకున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరతంరం లోకేష్ పని చేస్తున్నారు. అనేక రాష్ట్రాలు పోటీ పడినా... మన రాష్ట్రానికి గూగుల్ తో పాటు, అనేక పెద్ద సంస్థలను తీసుకు వచ్చారు. చంద్రన్న కార్మిక చైతన్య యాత్ర పేరుతో రఘురామరాజు అసలైన కార్మిక నేతగా పేరుపొందారు. 120 నియోజకర్గాలలో యాత్ర చేసిన రఘు.. కార్మికులకు ఎప్పుడూ అండగా నిలబడ్డారు. మే డే అంటే ఎర్రజెండా అనే రోజుల నుంచి నేడు పసుపు జెండా కార్మిక జెండా అనేలా రఘు రెపరెపలాడించారు. టీడీపీ మ్యానిఫెస్టోలో కార్మికుల సమస్యలపై ప్రస్తావించారంటే. రఘు కృషే నిదర్శనం. పోలీసుల దాడిలో వెన్నుపూస దెబ్బ తిన్నా.. కార్మికుల కోసం నిలబడిన వ్యక్తి గొట్టుముక్కల రఘు. జోగి రమేష్ నాడు అధికార మదంతో చంద్రబాబు ఇంటిపై దాడికి వస్తే.. అతన్ని అడ్డుకున్న వ్యక్తి రఘు. కార్మికులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం, వారి కష్టాలను తీర్చడంలో ఎప్పుడూ ముందుంటారు. ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాం.

ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ... గత చీకటి ప్రభుత్వాన్ని పారద్రోలిన యాత్ర నారా లోకేష్ యువగళం పాదయాత్ర. మంత్రి సుభాష్, గొట్టుముక్కల రఘు రామరాజు వంటి వారు నారా లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేశారు. మాలాంటి వాళ్లు ఎంతోమంది లోకేష్‌తో యువగళం పాదయాత్రలో పాల్గొన్నాం. లోకేష్ నిలబడి మాట్లాడేందుకు, కనీసం స్టూల్ కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. గత ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు పెట్టినా లోకేష్ ధైర్యంగా ముందుకు అడుగులు వేశారు. నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టాలని ప్రారంభించినా.. ప్రభుత్వం ఇబ్బందులు పెట్టింది. గత ప్రభుత్వం అరాచకాలు చూసే... కూటమికి ప్రజలు తిరుగులేని పట్టం కట్టారు. 2047 నాటికి వికసిత భారత్ నారా లోకేష్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్మిక నాయకులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 'యువగళం' లోకేశ్ జీవితంలో.. రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు

**●లోకేశ్ మన నాయకుడు.. మనకు న్యాయంచేస్తాడనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించింది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): "2023 జనవరి 27న కుప్పంలో మొందలైన యువగళం పాదయాత్ర, నారాలోకేశ్ ను ప్రజల హృదయాల్లో బలమైనా నాయకుడిగా ప్రతిష్టింపచేసింది. ఆయన పట్టుదల, సంకల్పాన్ని ప్రజలకు పరిచయం చేసింది. ఆ పాదయాత్ర లోకేశ్ జీవితానికి, రాష్ట్ర రాజకీయాయలకు కీలక మలుపుగా నిలిచింది. ప్రజా చైతన్యంతో పాటు, పతనమైన రాష్ట్ర భవిష్యత్తు పున:నిర్మాణమే తన లక్ష్యంగా లోకేశ్ నాడు ప్రారంభించిన యువగళం పాదయాత్ర, అతి తక్కువ కాలంలోనే అన్నివర్గాల ప్రజలకు చేరువైంది. రైతుల బాధలు.. నిరుద్యోగులు సమస్యలు. మహిళల కష్టాల పరిష్కారం దిశగా నాడు లోకేశ్ వేసిన అడుగులు నేడు కేవలం 18 నెలల్లోనే కార్యరూపం దాల్చాయి.

**యువగళం పాదయాత్ర కాదు.. కొన్ని తరాల ఆశలు, ఆశయాలకు లోకేశ్ ఇచ్చిన బలమైన హామీ**

యువగళం కేవలం పాదయాత్ర కాదు.. భావి నాయకుడు లోకేశ్ కొన్ని తరాల ఆశలు, ఆశయాలకు ఇచ్చిన బలమైన హామీ. సాఫ్ట్ లీడర్ నుంచి మాస్ లీడర్‌గా లోకేశ్ ఎదిగిన తీరు... ఎందరో దేశ యువ రాజకీయనాయకులకు ప్రేరణగా, స్ఫూర్తిగా నిలిచింది. యువగళం యాత్రతో.. ఇతను మన నాయకుడు. మన మాట వింటాడు.. మనకు న్యాయం చేస్తాడనే నమ్మకం ప్రజల్లో కలిగించడంలో లోకేశ్ విజయం సాధించారు. యువగళంతో అటు పార్టీ కార్యకర్తలతో పాటు.. 5 కోట్ల ప్రజల అభిమానాన్ని, విశ్వాసాన్ని, అంతులేని నమ్మకాన్ని లోకేశ్ చూరగొన్నారు. నమ్మకమైన ప్రజానాయకుడిగా జనహృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఏపీని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడంలో లోకేశ్ తనకు తానే సాటిగా నిలిచాడు. తాత పట్టుదల. తండ్రి మార్గదర్శకత్వం.. ఆలోచనా దృక్పథంతో పెట్టుబడిదారుల్ని ఆకట్టుకోవడంలో లోకేశ్ పాదరసం కంటే చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ప్రపంచ ప్రతిష్టాత్మక కంపెనీలు.. సంస్థల్ని ఏపీ వైపు మళ్లించడంలో నిష్ణాతులైన, తలపండిన రాజకీయ నాయకులకే ఆయన దిక్సూచిగా నిలుస్తున్నారు.

**లోకేశ్ తో సాగించిన ప్రయాణంలో ఆయనతో నా అనుబంధం మరింత బలపడింది**



యువగళం యాత్రలో లోకేశ్‌తో కలిసి నడిచిని నాటి మధుర క్షణాలు నాకు ఎప్పటికీ గుర్తుంటాయి. ఆయనతో నాకున్న అనుబంధం ఆ సమయంలో మరింత బలపడింది. వయసులో చిన్నవాడైనా..ఆలోచనల్లో.. రాజకీయ పరిశీలన.. విశ్లేషణలో ఆయన ఎంతో మెరుగ్గా ఉండేవారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, చాలా లోతుగా, భవిష్యత్ పరిస్థితులకు తగినట్టుగా ఆలోచించేవారు. యువగళం యాత్ర అద్దంకిలోకి వచ్చాక లోకేశ్ తో పాదం కలిపాను. విశాఖపట్నం చేరేవరకు యువనేతతో ముందుకు సాగాను." అని ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో నాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు.

# ఆంధ్రుల ఆశాకిరణం నారా లోకేశ్

**●చెప్పింది చెప్పినట్లు చేసే నాయకులు**

**●లోకేశ్ ఆలోచనలతో విద్యా విప్లవానికి నాంది**

**●ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో 43 కేజీల కేక్ కటింగ్**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విప్లవానికి నాంది పలుకుతూ భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న ఆశా కిరణం యువ నాయకులు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... మెగా రక్తదాన శిబిరంలో 76 మంది పాల్గొన్నారని, వారందరికీ ధన్యవాదాలని చెప్పారు. ఎన్నికల సమయంలో చెప్పింది చెప్పినట్లు సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలు చేయించిన ఘనత మంత్రి నారా లోకేశ్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట కోసం మంచి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. గత ప్రభుత్వంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగులను జగన్ మోసం చేస్తే.. కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ఆధ్వర్యంలో 16 వేలకుపైగా టీచర్ పోస్టుల భర్తీతో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. ప్రతి ఏడాది మెగా డీఎస్సీ నిర్వహిస్తామని భరోసా కల్పించారని చెప్పారు.

**విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**

మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. రాష్ట్రంలో విద్యా విప్లవానికి నాంది పలికిన నారా లోకేశ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ప్రభుత్వ పుస్తకాలపై ఎక్కడా ముఖ్యమంత్రి ఫొటోలు లేకుండా అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. దావోస్ కేంద్రంగా రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్నారని, ఆంధ్రలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఇలాంటి నిబద్ధత గల నాయకుడు ఆంధ్ర రాష్ట్రానికి దొరకడం మనం చేసుకున్న అదృష్టమని అన్నారు. యువ నేత జన్మదినాన్ని గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు.

**43 కేజీల భారీ కేక్ కటింగ్**

ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో స్థానిక విజ్ఞాన మందిరంలో 43 కేజీల కేక్ కట్ చేసి.. మంత్రి నారా లోకేశ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ విజయాలు, ఆయన ప్రస్తానంపై ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్యుమెంటరీ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి నాని, ఏపీఐఐసీ చైర్మన్ దేగల ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర నాయకులు చిట్టబత్తిని చిట్టిబాబు, రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజా మాస్టర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర రాష్ట్రంలో పెను సంచలనం



గుంటూరు (చైతన్యరథం): నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ఏ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందో అని చెప్పటానికి నిదర్శనం 2024లో కూటమి విజయం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. తాత ఇచ్చిన స్ఫూర్తి.. తండ్రి నుంచి అలవర్చుకున్న పట్టుదల.. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు, యువత గళంగా మారి రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మొదలై నేటితో మూడు సంవత్సరాలు రాష్ట్ర ప్రజల తరపున మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. కుప్పంలో మొదలై... రాష్ట్రంలో పెను సంచలనం! అవరోధాలు.. అడ్డంకుల్ని అధిగమించి.. మొక్కవోని ధైర్యంతో జనంలోకి!! తన యువగళం పాదయాత్రకు మంత్రి నారా లోకేష్ 2023 జనవరి 27న తన తండ్రి, సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం అయిన కుప్పం నుంచే శ్రీకారం చుట్టారన్నారు. మొక్కవోని ధైర్యంతో మంత్రి లోకేష్ జనంలో వెళ్లి వారి సాదక బాధలు అడిగి తెలుసుకుంటూ దుకుసాగారు. ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సమావేశమై వారిలో నూతనోత్సాహం తెచ్చారు. పేదరికం లేని రాష్ట్రం కోసమే తాను పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా మంత్రి నారా లోకేష్ నాటి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని అకుంఠిత దీక్షతో చేపట్టిన 'యువగళం' పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి వైసీపీ విధ్వంస, అరాచక పాలనకి చరమగీతం పాడిందన్నారు.

## యువగళం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తి



మైలవరం (చైతన్యరథం): యువగళం పాదయాత్ర మూడెళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి యువగళం పాదయాత్ర యొక్క విశిష్టతను తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో శత్రువుల కోటలు బద్దలు కొట్టడానికి యువగళం పాదయాత్ర ఎంతో కీలకమని తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు తమ భవిష్యత్తు పట్ల ఒక భరోసాను కల్పించారని గుర్తు చేశారు. ఆనాడు లోకేష్ ప్రజల నుంచి విన్న ప్రతి సమస్య కూడా ఈ రోజు కూటమి ప్రభుత్వంలో ఒక పథకంగా మరి ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నాయన్నారు.

## రైస్ మిల్లుపై కాలుష్య నియంత్రణ మండలి కొరడా

◆ ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం



గన్నవరం (చైతన్యరథం): ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగంకాలుష్యాన్ని వెదజల్లుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న రైస్ మిల్లుపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కొరడా ఝుళిపించింది. కాలుష్యానికి కారణం అవుతున్న బాయిలర్లను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే విజయవాడ రూరల్ మండలం పి. నైనవరం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ రైస్ మిల్లు తీవ్ర కాలుష్యాన్ని వెదజల్లుతుందని దీని ఫలితంగా అనారోగ్యం బారిన పడుతున్నామని కాలుష్యాన్ని నివారించాలని కోరుతూ స్థానికులు కాలుష్య నియంత్రణ మండలికి గత కొంతకాలంగా ఫిర్యాదు చేస్తున్నారు. ఇదే సమస్యపై ఇటీవల గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ సంబంధిత సమస్యపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులను మౌఖికంగా ఆదేశించటంతోపాటు, అధికారికంగా లేఖ రాశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన పొల్యూషన్ బోర్డు ఈనెల 23 వతేది ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లుకు చేరుకుని తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా రైస్ మిల్ నుంచి ఊకతోపాటు దుమ్ము పరిసరాల్లో వ్యాపించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు విచారణ అధికారులు గుర్తించారు. ఈ మిల్లులో రోజుకి 7 టన్నుల వడ్లను మాత్రమే మిల్లింగ్ చేసేందుకు అనుమతి ఉండగా పరిమితికి మించి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ఏ విధమైన అనుమతులు లేకుండా రోజుకి మూడు టన్నుల పరిమితి గల బాయిలర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నట్లు విచారణ అధికారులు గుర్తించి పొల్యూషన్ బోర్డుకు నివేదిక సమర్పించారు. అనుమతులు ఉల్లంగించినట్లు నిర్ధారణ కావడంతో నిబంధనలు ఉల్లంఘించిన రైస్ మిల్లుపై పొల్యూషన్ బోర్డు చర్యలకు సిద్ధమైంది.

## లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా యువతను ఉద్యమ మార్గంలో నిలబెట్టిన యువగళం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్‌కి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి, రాష్ట్రాన్ని వైసీపీ అరాచక పాలన నుంచి విముక్తం చేయాలనే సంకల్పంతో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయ దిశనే మార్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత సమస్యలను, నిరుద్యోగాన్ని, రైతుల ఆవేదనను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్లిన ఉద్యమమే యువగళమని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర ద్వారానే వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు బట్టబయలయ్యాయని, అదే ఉద్యమం 2024 ఎన్నికల్లో ప్రజల తీర్పుకు పునాది వేసిందని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో కీలక మంత్రిగా బాధ్యతలు చేపట్టి, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన లక్ష్యంగా నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రానికి భవిష్యత్తును ఇస్తున్నాయని తెలిపారు. యువత ఆశలు, ప్రజల నమ్మకమే బలంగా ముందుకు సాగుతున్న నారా లోకేష్ నాయకత్వంలో యువగళం స్ఫూర్తి మరింత విస్తరించాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆకాంక్షించారు.

## విద్యార్థులు నైతిక విలువలతో ముందుకు నడవాలి

◆నీతి, నిజాయితీ, ధర్మాన్ని పాటించే వాళ్లు రియల్ హీరోలు

◆రైజ్ ఇండియా విజన్ 2047లో విద్యార్థుల పాత్ర కీలకం

◆ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మండిపాటు



వినుకొండ (చైతన్యరథం): ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకొని దేశభక్తితో ముందుకు నడవాలని ప్రభుత్వ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన రైజ్ ఇండియా విజన్ 2047 కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశభక్తితో విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి వికసిక్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నీతి, నిజాయితీ, దయ, ధర్మం, బాధ్యత, గౌరవం వంటి విలువలను అలవర్చుకొని ముందుకు సాగే వారే జీవితంలో రియల్ హీరోలని వివరించారు. విద్యార్థులను మంచి పౌరులుగా, సమాజానికి సేవ చేసే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నూతన టెక్నాలజీలతో నైపుణ్యాలను సంపాదించి ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నైతిక విలువలతో విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రతి ఒక్కరూ భావి భారత పౌరులుగా ఎదగాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్

◆గ్రీవెన్స్‌కు వచ్చే మహిళల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

◆ట్రాన్స్ జెండర్లకు ఉపాధిని కల్పించటానికి కృషి చేస్తానని హామీ



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం వికాస్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ట్రాన్స్ జెండర్లకు ఉపాధిని కల్పించటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, ప్రతి నెల మొదటి మంగళవారం మరియు చివరి మంగళవారం మహిళా గ్రీవెన్స్‌తో పాటు హెల్త్ క్యాంప్ కూడా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గత నాలుగు నెలలుగా ఈ కార్యక్రమం కొనసాగుతూ, వచ్చిన సమస్యల్లో 80-90 శాతం వరకు పరిష్కారం అందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గ్రీవెన్స్‌లో చిట్టీ పాటల మోసాలు, గంజాయి వినియోగం, ఈవ్‌టీజింగ్, వీధి దీపాలు, కాంపౌండ్ వాల్ సమస్యలు వంటి పలు అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా వికలాంగుల కాలనీలో చోటుచేసుకున్న ఘటనపై స్పందిస్తూ, ఈ సమస్యను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధి కల్పన, పెన్షన్లు, ఇళ్ల స్థలాలపై వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం విధానాల ప్రకారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రోడ్లు, డ్రైన్ల సమస్యలపై పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ మహిళా గ్రీవెన్స్‌కు ట్రాన్స్‌జెండర్లను కూడా ఆహ్వానించి, వారి సమస్యలను తెలుసుకున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. చదువుకున్న ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా ఒక చదువుకున్న ట్రాన్స్‌జెండర్‌కు గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయంలో ఉపాధి కల్పించనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రకటించారు. ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించటానికి ఇతర సంస్థలు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## యువగళం పాదయాత్రతో రాక్షస పాలనకు విముక్తి

◆ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు రాక్షస పాలన నుంచి విముక్తి పొందినప్పటికీ, విజయవాడ నగర అభివృద్ధిని అడ్డుకునే అదే విధమైన అడ్డంకులు విజయవాడ మున్సిపల్ కౌన్సిల్లో ఇంకా కొనసాగుతున్నాయని ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో రూ.13 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... యువనేత మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు నేటితో మూడేళ పూర్తవుతున్నాయని గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రం రాక్షస పాలన నుంచి విముక్తి పొందిందని, ఆ పాదయాత్రలో ప్రజల నుంచి నేరుగా తెలుసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు విజయవాడ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నగర అభివృద్ధికి సంబంధించిన కీలకమైన డీపీఆర్‌లను మున్సిపల్ కౌన్సిల్ తిరస్కరించడం దురదృష్టకరమన్నారు. విజయవాడ అభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ అడ్డుగోడగా మారిందని విమర్శించారు. విజయవాడ నగరంలో త్రాగునీరు, డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ వంటి మౌలిక వసతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీటికి శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామని ఎంపీ తెలిపారు.

**ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ...** యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రం అరాచక పాలన నుంచి విముక్తి పొందిందన్నారు. విజయవాడ సుందరీకరణ, అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. మున్సిపల్ కౌన్సిల్‌లో ఉన్న వైసీపీ సభ్యులు అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ ప్రతి పనిని జాప్యం చేస్తున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజయవాడ నగర అభివృద్ధికి అవసరమైన నిధులు ఎన్ని వేల కోట్లైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# నెల్లూరు ప్రక్షాళనకు మంత్రి నారాయణ 'మాస్టర్ ప్లాన్'

**●అడ్డుకుంటే ఖబడ్దార్ అని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ స్ట్రాంగ్ కౌంటర్!**

**●నెల్లూరు అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర క్షమించదు**

**●వరద ముప్పు లేని నెల్లూరు కోసం 50 కోట్లతో కాలువల ఆధునికీకరణ**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరాన్ని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి పొంగూరు నారాయణ అభివృద్ధి ప్రస్థానాన్ని పరుగులు తీయిస్తున్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కునారిల్లిన నగర వ్యవస్థలను చక్కదిద్దుతూ, భవిష్యత్తులో వరద ముప్పు అనేదే లేకుండా చేసేందుకు భారీ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు. నెల్లూరు నగరంపై మంత్రి నారాయణకి ఉన్న ప్రత్యేక మమకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఒప్పించి 50 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేయించారన్నారు. నగరం గుండా ప్రవహించే 12 ప్రధాన కాలువలను శాశ్వతంగా ప్రక్షాళన చేయాలని ఆయన సంకల్పించారనీ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి రామరెడ్డి కాలువ (70 లక్షలు), ఎల్లీ కాలువ (1.50 కోట్లు) పనులను స్వయంగా పరిశీలించానన్నారు. క్వాలిటీతో, నిర్ణీత సమయంలో పనులు పూర్తి కావాలని మంత్రి కచ్చితమైన ఆదేశాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.

**ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి ఘాటు కౌంటర్**

అభివృద్ధికి అడ్డుపడుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కౌంటర్ అటాక్ ఇచ్చారు. "అయ్యా చంద్రశేఖర్ రెడ్డి. మీకు అనేక విద్యాసంస్థలు ఉన్నాయి కదా రేపు ఉదయం మీ కాలేజీల ముందు నేను నాలుగు బంకులు పెట్టిస్తే మీరు ఒప్పుకుంటారా?" అంటూ సూటిగా ప్రశ్నించారు. పదో తరగతి చదువుకునే ఆడపిల్లలు వెళ్లే స్కూల్ ప్రహరీ గోడ పక్కన బంకుల సాకుతో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించడం ఏంటని ప్రశ్నించారు. హైకోర్టు నిబంధనల ప్రకారం స్కూల్ పరిసరాల్లో ఇలాంటివి ఉండకూడదని తెలిసినా, రాజకీయం కోసం మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. మంత్రి నారాయణ 15 కోట్ల సొంత నిధులతో స్కూల్‌ను డెవలప్ చేస్తుంటే, ఓర్వలేక చంద్రశేఖర్ రెడ్డి అడ్డుపడుతున్నారని.. బంకుల యజమానులకు తాము న్యాయం చేస్తామని, మధ్యలో ఎమ్మెల్సీ డ్రామాలు కట్టిపెట్టాలని హెచ్చరించారు. నెల్లూరు నగర ప్రయోజనాలే పరమావధిగా మంత్రి నారాయణ ముందుకు సాగుతున్నారని, ఇలాంటి ఎన్ని రాజకీయ అడ్డంకులు వచ్చినా నగరాభివృద్ధి ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజా సేవలో వెనకడుగు వేయను

**●భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజల ఋణం తీర్చుకుంటాను**

**●సొంత నిధులు వెచ్చించి అయినా సాగునీటి హామీ నెరవేరుస్తాను**

**●కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి**

**●యువగళం స్ఫూర్తి యాత్ర చేపట్టిన ఎమ్మెల్యే**



కావలి (చైతన్యరథం): ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజా సేవలో వెనకడుగు వేయనని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం కార్యక్రమం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం యువగళం స్ఫూర్తి యాత్రను ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో లోకేష్ ప్రతిష్టించిన 2000 కిలోమీటర్ల మైలురాయి వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రకు ముందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాత్ర ప్రారంభమైంది. మరోసారి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టినట్లే వాతావరణం నెలకొనగా, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే వెంట అడుగులు వేశారు. కావలి నుంచి కొత్తపల్లి వరకు రహదారులు జనసంద్రంతో నిండిపోయాయి. దారిపొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలుకగా, నాయకులు, కార్యకర్తలు గజమాలలతో సత్కరించారు. ప్రజలు జననీరాజనాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ... తాను రాజకీయాల్లోకి డబ్బుల కోసం రాలేదని, డబ్బులు వదులుకొని ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేక అనుబంధం ఉందని, రాష్ట్ర అభివృద్ధి ఆయన ధ్యేయమని తెలిపారు. తన జీవితం ఎప్పుడూ ఒంటరిదేనని, శత్రువులను కూడా ఇబ్బంది పెట్టే మనస్తత్వం తనది కాదన్నారు. కావలి అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, స్వశక్తితో ఎదిగి ఈర్ష్యా-ద్వేషాలకు దూరంగా ఉంటూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారంటే తనపై నమ్మకం ఉంచినట్టేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ధ్యేయమని అన్నారు. తన వ్యాపార సామ్రాజ్యాన్ని పక్కన పెట్టి కావలినే తన కుటుంబంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు. అలుపెరగని యోధుడిలా పోరాడే స్ఫూర్తి చంద్రబాబునాయుడు నుంచే వచ్చిందని, తండ్రి బాటలోనే తనయుడు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సరైన ప్రణాళికతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని తాను నిరూపించానన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నా, అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నానని, దీనికి కారణం పార్టీ జెండాపై ఉన్న అచంచలమైన నమ్మకమని తెలిపారు. లోకేష్ స్ఫూర్తితోనే ఈ యాత్ర చేపట్టామని, ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకే యువగళం పాదయాత్ర జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్ చరిత్ర పుస్తకాలలో జనవరి 27 ప్రత్యేకంగా లిఖించబడుతుందని వ్యాఖ్యానించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధిపై కీలక హామీలు ప్రకటిస్తూ, సొంత నిధులు వెచ్చించి అయినా సిరిపురం, చలంచర్ల, కొత్తపల్లి, రాజువారి చింతలపాలెం అనే నాలుగు పంచాయతీలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని, ఆర్డిఎస్ స్కీమ్ ద్వారా విద్యుత్ లైన్ల మార్పు జరుగుతుందన్నారు. అతి త్వరలో పెద్దపవని రోడ్డు రైల్వే ట్రాక్ వద్ద అండర్‌పాస్ నిర్మిస్తామని ప్రకటించారు. తాను హామీలు పూర్తి చేసిన తర్వాతే ఓటు అడగడానికి వస్తానని, ప్రజలు అండగా ఉన్నంత వరకు సేవ చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను పరిశీలించిన స్పీకర్ అయ్యన్న

రోలుగుంట (చైతన్యరథం): జనవరి 30, 31వ తేదీల్లో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న 'అనకాపల్లి ఉత్సవ్' ఏర్పాట్లను ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం పరిశీలించారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కలెక్టర్ విజయ కృష్ణన్లతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవను స్పీకర్ సందర్శించారు.

# నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ నెల్లూరులో టీడీపీ శ్రేణుల భారీ ర్యాలీ




నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి మూడు ఏళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లూరు సిటీలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు అండ్ టీం, కొమ్మరి విజయమ్మ, 47 డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్ అండ్ టీం, నెల్లూరు సిటీ మహిళా శక్తి టీం తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



గిద్దలూరు (చైతన్యరథం): పదో తరగతి విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీని టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్‌రెడ్డి పంపిణీ చేశారు. విద్యకు పెద్దపీట వేస్తూ, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా "పూలమాలలు, శాలువాలు వద్దు, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులే ముద్దు" అని ఇచ్చిన పిలుపుతో నూతన సంవత్సర వేడుకల్లో శుభాకాంక్షలు తెలుపుతూ అందచేసిన విద్యా సామాగ్రిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు మరియు స్కేళ్లను అందచేశారు. అలాగే 9వ తరగతి విద్యార్థినులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులంతా కష్టపడి చదివి, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి నాగభూషన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, బిల్లా రమేష్, లోక్కు రమేష్, పట్టణ టీడీపీ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో రథ సప్తమి వేడుకలు విజయవంతం

**●టీటీడీ సదుపాయాలపై భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు**

**●ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**



తిరుమల (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టీటీడీ బోర్డు సూచనలతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే ఈ ఏడాది జనవరి 25వ తేదిన రథ సప్తమి వేడుకలను కూడా టీటీడీ, జిల్లా, పోలీసు యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకుల సమిష్టి కృషితో అంగరంగవైభవంగా నిర్వహించామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలియజేశారు. రథసప్తమి వేడుకలు విజయవంతమవ్వడంతో మంగళవారం మధ్యాహ్నం ఆయన అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులు తిరుమలకు వస్తున్నారని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రథ సప్తమి రోజున నిర్విరామంగా కష్టపడిన అర్చక స్వాములు, వాహన బేరర్లు, శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు.

అదనపు ఈవో శ్రీ సి. హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ రథ సప్తమి సందర్భంగా భక్తుల నుండి వాట్సాప్, ఐవీఆర్‌ఎస్, శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయాలు సేకరించడం జరిగిందని, భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఉత్తరమాడ వీధిలో ఒక భక్తుడు కూడా సదుపాయాలు బాగాలేవని చెప్పకపోవడం టీటీడీ కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. పలువురు భక్తులు గ్యాలరీల్లో అదనపు మరుగుదొడ్లు, స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారని అందుకు తగిన విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.

## రాష్ట్ర రాజకీయాలను మార్చిన యువగళం పాదయాత్ర




చిత్తూరు (చైతన్యరథం): భారతదేశ రాజకీయాల్లోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ పాదయాత్ర యువగళం పాదయాత్ర అని, రాష్ట్ర రాజకీయాలను మార్చిన ఘనత లోకేష్ యువగళం పాదయాత్రకు దక్కుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు చిత్తూరు పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా రూపొందించిన కేక్ కట్ చేశారు. అనంతరం సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ... లోకేష్ బాబు చేసిన ఈ పాదయాత్ర పదవి కోసం కాకుండా ప్రజల కోసం చేసిన యాత్ర. రైతుల కోసం, విద్యార్థుల కోసం మహిళల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, చేసిన యాత్ర. ఆనాటి జగన్ సర్కార్ నియంతృత్వంతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని ఆటంకాలు పెట్టినా, తోసుకుంటూ, దూసుకుంటూ, తొక్కుకుంటూ చేసిన యాత్ర పాదయాత్ర. ఒంటి చేత్తో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్ని రాష్ట్ర ప్రజల్ని గెలిపించింది. రాష్ట్రాన్ని రాక్షసుల నుండి కాపాడింది. కుప్పం నుండి శ్రీకాకుళం వరకు జరిగిన ఈ పాదయాత్ర 3800 చేసి భారత రాజకీయాల్లో ఆల్‌టైమ్ రికార్డుగా నిలబడి ఉంది. ఎండ, వాన, రాయి, రెప్ప లెక్కచేయకుండా జరిగిన ఈ పాదయాత్ర యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, టిడిపి తవనంపల్లి మండల మాజీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, చిత్తూరు రూరల్ ఎస్సీ సెల్ నాయకుడు గోవిందు, రైతు కార్యదర్శి జైపాల్, బీసీ నాయకుడు మత్యం రామచంద్రయ్య, తడకర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలను పరిష్కరించండి

**●డిఆర్ఎంకు విజయబాబు వినతి**



నగిరి (చైతన్యరథం): నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు మంగళవారం చెన్నైలోని డిఆర్ఎం శైలేంద్ర సింగ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేట్ పుత్తూరు నుంచి పట్టణంలోకి ప్రజలు రాకపోకలు సాగించే విధంగా ద్రౌపతి దేవి గుడి వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ ప్రాంతంలో రాకపోకలు సాగించేందుకు సరైన మార్గం లేకపోవడం వల్ల తరచూ పట్టాలు దాటుతూ ప్రజలు ప్రమాదాలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆయన 2.5 మీటర్స్ అండర్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎల్ సి నెంబరు 51, 65 రైల్వే గేట్లు వద్ద ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, 52వ నెంబరు ఎల్‌సి గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని తెలిపారు. తిరుత్తణి నుంచి రేణిగుంట వరకు యూనిట్ ట్రైన్లను పొడిగించాలని కోరారు. పుత్తూరు రైల్వే స్టేషన్ లో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు, సీనియర్ సిటీజన్లు ఇబ్బంది పడుతున్నారని అందుచేత వెంటనే మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. దీనికి సంబంధించి ఒక్క వారంలోపు మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకురావాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో రవినాయుడు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి



జలుమూరు (చైతన్యరథం): విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం జలుమూరు మండలం కరవంజ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా భవిష్యత్తు బాటలు వేయాలని సూచించారు. గత నాలుగేళ్లుగా శత శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు రాష్ట్ర స్థాయి అవార్డుల అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడికి నాణ్యతాప్రమాణాలతో విద్యను అందించాలన్న ఉద్దేశంతో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరించినట్లు చెప్పారు. విద్య, ఉపాధి, ఉద్యోగం కల్పనే కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జడ్పీటీసీ సభ్యురాలు ఎం. విజయశాంతి, కళాశాల ప్రధానాచార్యులు శివకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పనులను వెంటనే పూర్తి చేయండి

**●కొత్త పనులు త్వరగా ప్రారంభం కావాలి..**

**●3మండలాల అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం**

**●55మందికి రూ.23 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**



రాప్తాడు (చైతన్యరథం): ఉపాధి హామీ కింద చేపట్టిన పనులు ఎక్కడా పెండింగ్‌లో ఉండకూడదని వాటిని వెంటనే పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ డిఈ, ఏఈలు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో ఇప్పటివరకు ఎన్ని పనులు జరుగుతున్నాయి. అవి ఎంతవరకు వచ్చాయన్న విషయాల గురించి ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేసి మస్టర్లు క్లోజ్ చేయాలన్నారు. అలాగే కొత్త పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూలీలకు ఇబ్బంది కలగకూడదని కొత్త పనులు వెంటనే ప్రారంభం కావాలన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితుల గురించి కూడా ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం ఆరు మండలాలకు సంబంధించి 55 మందికి గాను 23 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇప్పటివరకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ కింద మొత్తం 7 కోట్ల 75 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఎలాంటి సాయం అడిగినా చేస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో ఎక్కడా ఇబ్బంది పడకూడదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశం అని.. ఆయనకు రాప్తాడు నియోజకవర్గ ప్రజలు తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## యువగళం పాదయాత్ర చారిత్రాత్మక ఘట్టం

**●రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం ముందు విద్యార్థుల సంబరాలు**

**●ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ సప్లై కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు**



కర్నూలు (చైతన్యరథం): యువగలం పాదయాత్ర దేశ చరిత్రలో ప్రత్యేక ఘట్టమని సివిల్ సప్లై కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తలముడిపి మహేష్‌నాయుడు అన్నారు. మంగళవారం రోజున స్థానిక రాయలసీమ యూనివర్సిటీలో యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో యువగలం పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తలముడిపి మహేష్‌నాయుడు హాజరై ప్రసంగించారు. దేశ చరిత్రలోనే యువగలం పాదయాత్ర ఎంతో ప్రత్యేకమైనదని రాక్షస పాలనకు చరమగీతం పాడారని రాష్ట్ర ప్రజలకు శు భప్రదం చేసే విధంగా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు తన పాదయాత్రతో ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో విద్యావ్యవస్థకు పట్టిన శనిని నారా లోకేష్‌బాబు తన నాయకత్వంలో వదిలిస్తున్నారని ఇది రాష్ట్ర విద్యార్థులు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్‌బాబు విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని అందుకు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క విద్యార్థి రుణపడి ఉంటారని అన్నారు లోకేష్ బాబు సారథ్యంలో అనేక సంస్కరణలు చూస్తామని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మధుకృష్ణ, ఎల్ల గౌడ్, ఎర్రగూడూరు ఉసేన్, శివ, నాగరాజు, తరుణ్, మల్లికార్జున రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థులు రాజకుమార్, గణేష్ నాయక్, సాయి, లింగమయ్య, రవి సుధాకర్, ప్రదీప్, ప్రకాష్, మనోజ్, మనోహర్, మంజు, నవీన్, వాసు, వంశీ ప్రకాష్, ఆనంద్, శరత్, అలీ, శ్రీకాంత్, శ్రీనాథ్, సిసింద్రీ, విక్రమ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాల్లో యువగళం పెను సంచలనం

**●నెల్లూరు నగరంలో యువగళం - ప్రజాగళం పేరిట భారీ ర్యాలీ నిర్వహించిన టీడీపీ నాయకులు**



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గతంలో చేపట్టిన 'యువగళం' పాదయాత్ర దేశ రాజకీయాల్లో పెను సంచలనమని ఆ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. లోకేశ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరులో 'యువగళం-ప్రజాగళం' పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో నగరంలోని ప్రధాన మార్గాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు అత్యాధునిక విద్య అందించేందుకు మంత్రిగా లోకేశ్ అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ.. లోకేశ్ పాదయాత్ర ఏపీ రాజకీయాలకు గేమ్ ఛేంజర్ అని చెప్పారు. 97 నియోజకవర్గాల్లో 'యువగళం' కొనసాగిందని.. అందులో 90 చోట్ల కూటమి ఎమ్మెల్యేలు గెలుపొందారని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు.



# న్యూఢిల్లీ వేదికగా ఓ చారిత్రక ఘట్టం

## భారత్-ఈయూ ఒప్పందంలో కీలక అంశాలివే..



ఢిల్లీ: దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. భారత్ – ఐరోపా సమాఖ్య(ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) ఖరారైంది. ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా అభివర్ణించారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు. భారత్ – ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలను తొలిసారి 2007లో ప్రారంభించాయి.

18 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఈ ఒప్పందం ఖరారైంది. ఎఫ్‌టీఏ ఒప్పందంలో ఖరారైన కీలక అంశాలు పరిశీలిస్తే ఈయూతో జరిగిన తాజా ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టై ల్స్, డైమండ్స్, లెదర్ వంటి రంగాలకు ప్రోత్సాహం కానుంది. ఇదే సమయంలో యూరప్ కార్లు, యంత్ర పరికరాలు భారత మార్కెట్లోకి ప్రవేశం సులభతరం అవుతుంది.

వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపైనా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. యూరప్.. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, ఇతర ప్రాంతాలతో తన దౌత్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసు కోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో భారత్‌తో ఈ కొత్త భాగస్వామ్యం ఏర్పడింది. రక్షణ రంగం విషయంలో భారత్, ఈయూ 2004 నుంచి వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. తాజాగా.. కుదిరిన రక్షణ భాగస్వామ్యం(ఎస్‌డీపీ) ఒప్పందం ఇరుపక్షాల మధ్య రక్షణ, భద్రతా సహకారాన్ని మరింత దగ్గర చేసింది. ఈ ఒప్పందంతో ఈయూ నిర్వహించే సెక్యూరిటీ యాక్షన్ ఫర్ యూరప్ కార్యక్రమంలో పాల్గొనడానికి భారతీయ సంస్థలకు మార్గం సుగమమైంది.

ఇరుదేశాల స్వేచ్ఛా వాణిజ్యం విషయానికి వస్తే.. ఈ ఒప్పందం కోసం 2007లో చర్చలను ప్రారంభించా యి. అయితే ఇరుపక్షాల లక్ష్యాల్లో వ్యత్యాసం కారణంగా 2013లో చర్చలు ఆగిపోయాయి. 2022 జూన్‌లో తిరిగి ప్రారంభమయ్యాయి.

స్వేచ్ఛా వాణిజ్యంలో జరిగిన ఒప్పందంతో ఐరోపాకు భారతీయ కార్మికుల రాకపోకలు సులభతరం కానున్నాయి. ఈయూ వస్తువుల వాణిజ్యంలో భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈయూతో భారత్ వస్తువుల వాణిజ్యం సుమారు 136 బిలియన్ డాలర్లుగా ఉందని పలు ఏజెన్సీలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. మొత్తంగా ఢిల్లీలో జరిగిన 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఢిల్లీలో జరిగిన 77వ భారత గణతంత్ర ఉత్సవాలకు యూరోపియన్? కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఈయూ కమిషన్ అధ్యక్షు రాలు ఉర్సులా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వీరితో ప్రధాని మోదీ చర్చలు జరిపి విజయవంతమయ్యారు. ఈయూ కౌన్సిల్ ప్రెసిడెంట్ కోస్టా మాట్లాడుతూ 'ఐరోపా, భారత్? బంధం ఈనాటిది కాదు. ఈ ఒప్పందం చరిత్రాత్మక ముందడుగు. ఇది కుదిరేందుకు ప్రధాని మోదీ ఎంతో చొరవ తీసుకున్నారు' అని కొనియాడారు.

# మోదీ పోస్ట్ వక్రీకరించిన గ్రోక్

### *మరో వివాదంలో మస్క్ చాట్‌బాట్*



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్కుకు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విటర్) ఏఐ టూల్ గ్రోక్‌పై తాజాగా వివాదం చెలరేగింది. రిపబ్లిక్ డే సందర్భంగా మాల్దీవుల నుంచి వచ్చిన శుభాకాంక్షలకు ప్రధాని మోదీ ఇచ్చిన రిప్లై పోస్టు అర్థాన్నే గ్రోక్ మార్చేసింది. దౌత్యపరమైన సందేశాన్ని వక్రీకరించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు శుభాకాంక్షలు చెప్పారు. దీనిపై మోదీ ధన్యవాదాలు చెబుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరుదేశాల్లోని ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని రాసుకొచ్చారు. దివేహి (మాల్దీవులు అధికారిక భాష)లో ఆ పోస్టు పెట్టారు. అయితే గ్రోక్ మోదీ సందే శాన్ని పూర్తిగా మార్చేసింది. పూర్తి భిన్నమైన అర్థంలో ఆంగ్లంలోకి అనువాదం చేసింది. "మాల్దీవుల్లో భారత 77వ స్వాతంత్ర్య వేడుక లు జరిగాయి. అందులో మాల్దీవుల ప్రభుత్వం పాల్గొంది. ఈ ప్రభుత్వం భారత వ్యతిరేక ప్రచారాల్లో పాల్గొంది" అని ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా అనువదించింది. గణతంత్ర దినోత్స వం పదం స్థానంలో స్వాతంత్ర్య దినోత్సవంగా ట్రాన్స్‌లేట్ చేసింది. ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా ఉన్న ఈ అనువాదం వివాదాస్పదమవుతోంది. ఏఐపై పూర్తిగా ఆధారపడితే ప్రమాదం తప్పదని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం అందుబాటు లో ఉన్న ఏఐ ఫీచర్లన్నీ ప్రయోగదశలోనే ఉన్నాయని సంబంధిత సంస్థలు చెబుతున్నా ఇలాంటి సున్నితమైన అంశాలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. కాగా మహిళలు, చిన్నారుల అసభ్య చిత్రాలను గ్రోక్ సృష్టిస్తుందంటూ ఇప్పటికే భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఎక్స్.. గ్రోక్ లో ఫొటోలను ఇబ్బందికరంగా మార్చే అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

# నేనూ భారతీయ పౌరుడినే..

### ఓసీఐ కార్డును ప్రదర్శించిన ఆంటోనియో కోస్టా



న్యూఢిల్లీ: భారత్-ఐరోపా సమాఖ్య (ఈయూ) మధ్య దాదాపు 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. న్యూఢిల్లీలో జరిగిన 16వ భారత్-ఈయూ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందం పూర్తయింది. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా పర్యవేక్షణలో జరిగిన ఈ ఒప్పందాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా చర్చించుకుంటున్నారు. ఈ ఒప్పందాన్ని ముఖ్యమైన భౌగోళిక రాజకీయ స్థిరీకరణగా ఆంటోనియా కోస్టా అభివర్ణిం చారు. ఈ ఒప్పందం తనకెంత ప్రత్యేకమైనదో వివరిస్తూ ఎవరూ ఊహించని విధంగా తన జేబులోని 'ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా' (ఓసీఐ) కార్డును ప్రదర్శించారు. భారతీయ మూలాలు కలిగిన వారికి దీర్ఘకాలిక వీసా, గుర్తింపు కార్డును భారత ప్రభుత్వం జారీ చేస్తుంటుంది. గోవా మూలాలున్న యూరో పియన్ కౌన్సిల్ అధ్యక్షుడు కోస్టా కావడం విశేషం. 'నేను యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడిని. అంతేకాదు.. ఓవర్సీస్ ఇండియన్ సిటిజన్‌ను కూడా. దాన్ని బట్టే మీరు ఊహించుకోవచ్చు. ఇది నాకు చాలా ముఖ్యమైన సందర్భం. గోవా మూలాలున్న వ్యక్తిగా నేనెంతో గర్విస్తున్నారు. మా తండ్రి గారి కుటుంబం గోవా నుంచే వచ్చింది. ఆవిధంగా చూసిన ప్పుడు యూరప్, భారత్ మధ్య సంబంధాలు వ్యక్తిగతంగా కూడా నాకెంతో ప్రత్యేకమైనవి' అని కోస్టా తెలిపారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయన్‌తో కలిసి ఈయూ ప్రతినిధి బృందానికి ఆయన నేతృత్వం వహించారు. భారత్-ఈయూ మధ్య వాణిజ్య సంప్రదింపులు ముగిశాయని, రెండు దేశాల మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశం ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని కోస్టా అన్నారు. తమ మధ్యనున్న భాగస్వామ్యాన్ని సరికొత్త స్థాయికి ఈరోజు తీసుకు వెళ్తామని చెప్పారు. ప్రపం చంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా పౌరుల ప్రయో జనాలకు కలిసికట్టుగా పనిచేయనున్నామని చెప్పారు. ప్రపంచ శాంతి, సుస్థిరత, ఆర్థిక వృద్ధి, సమ్మిళిత అభివృద్ధికి ఈ ఒప్పందం ఎంతగానో దోహదప డుతుందని అన్నారు. ఒకప్పటి పోర్చుగీస్ కాలనీగా ఉండే గోవాలో కోస్టా కుటుంబ మూలాలు ఉన్నాయి. ఆయన తాత గారు గోవాలోనే పుట్టి ఎక్కువ కాలం అక్కడే జీవించారు. కోస్టా సైతం గతంలో పోర్చుగీస్ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన తండ్రి ఓర్లాండో డా కోస్టా ప్రముఖ రచయిత కూడా. ఆయన రచనల్లో గోవా ప్రభావం ఎక్కువగా కనిపించేది. ఆంటోనియో కోస్టా పోర్చుగీసు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 2017లో ఆయనకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఓసీఐ' కార్డును అందజేశారు. ప్రపంచంలోని భారత సంతతి ప్రముఖుల్లో కోస్టా ఒకరని ఆ సందర్భంగా కోస్టాను మోదీ అభినందించారు. 2017లో భారత్‌లో కోస్టా పర్యటించిన ప్పుడు 'ప్రవాసి భారతీయ సమ్మాన్' అవార్డును కూడా అందుకున్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వంటి ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె జరుగుతోంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ సమ్మెకు దిగాయి. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ల లో ప్రధానంగా.. వారానికి ఐదు రోజుల పని దినాలు(ఇప్పటికే రెండు శనివారాలు సెలవులు ఉన్నాయి), వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి. అంతేకాదు, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసన, ఆటోమేషన్, ఔట్‌సోర్సింగ్ వల్ల ఉద్యోగాలపై వస్తున్న ముప్పు, పని ఒత్తిడి తగ్గించాలని, మెరుగైన వర్కింగ్ కండిషన్స్ ఉండాలని, సిబ్బంది కొరత తీర్చాలని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ లేదా మెరుగైన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై జరిపిన చర్చలు ఫలించక పోవడంతో ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు దిగారు. ఫలితంగా దేశ వ్యాప్తంగా బ్యాంకు ఖాతాదా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# రైలు ఆలస్యం..రూ.9 లక్షల పరిహారం

### పోరాడి విజయం సాధించిన విద్యార్థిని



ఉత్తర్‌ప్రదేశ్: రైలు ఆలస్యం కావడం కొందరి జీవితాలను తలకిందులు చేస్తుంది. ఇలాంటి ఓ ఘటనలో ఎంట్రన్స్ పరీక్ష కోసం ఓ విద్యార్థిని ఏడాదిపాటు పడిన శ్రమ వృథా అయింది. న్యాయం కోసం ఆమె ఏకంగా రైల్వే శాఖపైనే పోరాటానికి దిగింది. ఏడేళ్ల పాటు పోరాటం చేసి.. చివరకు విజయం సాధించింది. రైల్వే నుంచి రూ.9 లక్షల పరిహారం పొందింది. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. యూపీలోని బస్తీ జిల్లాకు చెందిన సమృద్ధి అనే విద్యార్థిని 2018 మే7 బీఎస్సీ బయోటెక్నాలజీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఇంటర్‌సిటీ సూపర్‌ఫాస్ట్ రైలుకు టికెట్ బుక్ చేసుకుంది. బస్తీ జిల్లా నుంచి ఆ రైలు ఉదయం 11 గంటలకు లఖ్‌నవూకు రావాల్సి ఉంది. కానీ రెండున్నర గంటలు ఆలస్యమై మధ్యాహ్నం 1:30 గంట లకు చేరింది. అయితే పరీక్షా కేంద్రంలో మధ్యాహ్నం 12.30 గంటల వరకే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. దీంతో సదరు విద్యార్థిని ఆ పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయింది. తీవ్ర మనోవేదన గురైన ఆమె న్యాయ పోరాటానికి దిగింది. రైలు ఆలస్యం కారణంగా పరీక్ష రాయకపోవడంతో తాను ఏడాది కాలాన్ని నష్టపోయానంటూ జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ నష్టానికి గానూ తనకు రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని కోరింది. తాజాగా వినియోగదారుల కమిషన్ సమృద్ధికి రూ.9.10 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఆ సొమ్మును 45 రోజుల్లోగా చెల్లించా లని ఆదేశించింది. ఆలస్యం చేస్తే చెల్లింపులో 12 శాతం వడ్డీని అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

# ట్రంప్ ఇమిగ్రేషన్ విధానంపై అమెరికన్లలో అసంతృప్తి


అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికన్లు అసంతృప్తితో ఉన్నారు. ఈ అంశంలో ట్రంప్ నిర్ణయాలకు ప్రజల మద్దతు భారీగా తగ్గింది. రాయిటర్స్-ఇప్సాస్ నిర్వహించిన పోల్లో ఈ విషయం వెల్లడైంది. వలసలపై ఆయన తీసుకుంటున్న కఠిన చర్యలు చాలాదూరం వెళ్లాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వలసదారులను అడ్డుకోవడానికి అమెరికాలోని పలు ప్రాంతాల్లో ట్రంప్ యంత్రాంగం ఇమిగ్రేషన్ ఏజెంట్లను మోహరించింది. దీనికి నిరసనగా జరిగిన ఘర్షణల్లో ఆ ఏజెంట్ల చేతిలో శనివారం మినియాపొలిస్ మరో అమెరికా పౌరుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు ముందు, తర్వాత అంటే శుక్రవారం నుంచి ఆదివారం మధ్య ఈ పోల్ చేపట్టగా.. ట్రంప్ నిర్ణయాలను ఆమోదించే వారి సంఖ్య తగ్గిపోయింది. తాజాగా 39 శాతం మంది ఆమోదించగా.. అంతకుముందు ఆ రేటు 41 శాతంగా ఉంది. 53 శాతం మంది ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేశారు. ఈ విషయంలో తొలుత ఆయనకు ప్రజల నుంచి భారీ ఆమోదం లభించింది. గత ఫిబ్రవరిలో 50 శాతం మంది ఆయన విధానాలకు అనుకూలంగా స్పందించడం గమనార్హం. ఏది ఏమైనా ట్రంప్ నిర్ణయాలపై అమెరికన్లలోనూ తీవ్ర చర్చ జరుగుతోంది.




# ట్రేడ్ డీల్‌లో ఆలస్యం చేశారు..

## మీపై సుంకాలు పెంచుతున్నాం: దక్షిణకొరియాకు ట్రంప్ షాక్

దక్షిణ కొరియా దిగుమతులపై సుంకాలను పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలపడంపై ఆ దేశ చట్టసభలో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ దేశం 15 శాతం టారిఫ్‌లు చెల్లిస్తుంది. తన సొంత ట్రూత్ సోషల్‌లో ఈ మేరకు ఆయన పోస్టు పెట్టారు. దక్షిణ కొరియా యూఎస్తో కుదుర్చుకున్న ఒప్పందానికి కట్టుబడి ఉండటం లేదు. అధ్యక్షుడు లీ జేమ్యుంగ్, నేను.. గతేడాది ఇరుదేశాలకు ప్రయో జనకరమైన గొప్ప ఒప్పందం కుదుర్చుకున్నాం. ఆ దేశ శాసనసభ దీనిపై ఇప్పటివరకు ఆమోదం తెలపలేదు' అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని కారణంగా ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువులపై సుంకాలను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచు తున్నట్లు తెలిపారు. ఆటోమొబైల్స్, కలప, ఔషధ రంగాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ టారిఫ్లు వెంటనే అమల్లోకి వస్తాయని వైట్ హౌస్ పేర్కొంది.




# అమెరికా లేకుంటే యూరప్‌నకు రక్షణ లేదు

## నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే



గ్రీన్‌ల్యాండ్ వ్యవహారంలో ఐరోపా కూటమి, అమెరికాల మధ్య విభేదాలు తలెత్తిన వేళ.. నాటో చీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం మద్దతు లేకపోతే యూరప్‌కు రక్షణే లేదని హెచ్చ రించారు. బెల్జియంలో ఈయూ చట్టసభ్యులతో జరిగిన సమావేశంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే ఈ విషయం గురించి ప్రస్తావించారు. "అమెరికా సాయం లేకుండానే యూరోపియన్ యూనియన్ లేదా ఐరోపా తనను తాను రక్షించుకోగలదని ఎవరైనా అనుకుంటే.. అలాగే భ్రమ పడుతూ ఉండండి. ఎందుకంటే అది సాధ్యమయ్యే పని కాదు. ఐరోపాకు ఆత్మరక్షణ చేసుకునే సామర్థ్యం లేదు. ఒకవేళ ఈ విషయంలో సొంతంగా నిలబడాలనుకుంటే.. ఐరోపా దేశాలు రక్షణపై వ్యయాలను పెంచాల్సి ఉంటుంది. అయితే, ఐరోపా, అమెరికా పరస్పరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని మార్క్ రుట్టే వెల్లడించారు. గ్రీన్లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామన్న ట్రంప్ హెచ్చరికలతో అమెరికా, ఐరోపా దేశాల మధ్య బంధం బీటలు వారిన సంగతి తెలిసిందే. గ్రీన్‌లాండ్‌కు మద్దతిస్తున్న ఐరోపా దేశాలపై సుంకాలను విధిస్తానని ట్రంప్ బెదిరింపులు కూడా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో నాటో చీఫ్ మార్క్ రుట్టే.. అగ్రరాజ్య అధ్యక్షుడితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్ ప్రాంత భవిష్యత్తు ఒప్పందానికి వీరు ఓ ఫ్రేమ్ వర్క్ రూపొందించారు. దీంతో సుంకాలపై తన నిర్ణయాన్ని ట్రంప్ వెనక్కి తీసుకున్నారు.

# వాట్సాప్ చాట్‌ను మెటా చదవగలదా?

**- యూఎస్ కోర్టులో పిటిషన్..**

వాట్సాప్ మెసేజింగ్ యాప్ అత్యంత సురక్షితమైనదని భావిస్తుంటాం. ఎండ్ టు ఎండ్ ఎన్‌స్క్రిప్షన్ టెక్నాలజీతో నడిచే వాట్సాప్ మెసేజ్‌లను మూడో వ్యక్తి చదవడం అసాధ్యమని భావిస్తుంటాం. అయితే వాట్సాప్ చాట్‌ను దాని మాతృ సంస్థ 'మెటా' చదవగలదని అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం వాదిస్తోంది. ఈ విషయంపై యూఎస్ కోర్టును ఆశ్రయిం చింది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వాట్సాప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను ప్రవేశ పెడుతుంటుంది. యూజర్ల డేటా ఎక్కడా లీక్ కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటుంది. అయితే యాప్‌లో ఎండ్ టు ఎండ్ ఎన్?స్క్రిప్షన్ ఫీచర్ ఉన్నప్పటికీ ప్రైవేట్ మెసేజ్‌లను యాక్సెస్ చేసే అవకాశం మెటా ఉద్యోగులకు ఉంటుందని అంతర్జాతీయ వాట్సప్ వినియో గదారుల బృందం ఆరోపించింది. మెటా ఉద్యోగులు తమ ఇంజినీరింగ్ బృందానికి 'టాస్క్' అనే సందేశం పంపగానే, యూజర్ల ఐడీ ద్వారా మెసేజ్‌లను చూసేందుకు వారికి యాక్సెస్ లభిస్తుందని పేర్కొంది. శాన్ ఫ్రాన్సిస్కో కోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసిన అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం తమకు నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ వాదనను సమర్థించేలా ఎటువంటి ఆధారాలనూ కోర్టులో సమర్పించలేదు. కాగా, మెటా కంపెనీ ఈ ఆరోపణలను ఖండించింది. వాట్సాప్‌లో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉన్నందున, సందేశాలను పంపేవారు, అందుకునేవారు మాత్రమే చదవగలరని వెల్లడించింది. ఎన్?క్రిప్షన్ 'కీ'లు వినియోగదారుల మొబైల్స్‌లోనే ఉంటాయని, వాటిని వేరే వారు డీక్రిప్ట్ చేయడం కుదరదని స్పష్టం చేసింది.





## పాక్‌లో భక్తుల సందర్శనకు లవుడి గుడి

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయింది. లాహోర్‌లోని లవుడి(రాముడి కుమారుడు) దేవాలయం పర్యాటకుల సందర్శన కోసం సిద్ధమైంది. ది వాల్డ్ సిటీ లాహోర్ అథారిటీ మంగళవారం తెలిపిన వివరాల మేరకు.. లాహోర్‌లో ఉన్న అతి పురాతనమైన లవుడి గుడితో పాటు మరో రెండు కట్టడాలను అధికారులు పరిరక్షించారు. వాటికి మరమ్మతులు చేసి పూర్వ వైభవం తీసుకువచ్చారు. ఆగా ఖాన్ కల్చరల్ సర్వీస్ పాకిస్థాన్ సహకారంతో మూడు కట్టడాలు కొత్త శోభను సంతరించుకున్నాయి. 2018లో లవుడి గుడికి కొంత వరకు మరమ్మతులు జరిగాయి. ఇప్పుడు మరోసారి పూర్తి స్థాయిలో మరమ్మతులు జరిపి ప్రజల సందర్శన కోసం సిద్ధం చేశారు. ది వాల్డ్ సిటీ లాహోర్ అథారిటీ అధికార ప్రతినిధి తానియా ఖురేషీ మీడియాతో మాట్లాడుతూ 'లాహోర్ కోటకు సంబంధించిన ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని సెలెబ్రేట్ చేయాలనే ఉద్దేశంతో ఆ మూడు చారిత్రాత్మక కట్టడాలకు మరమ్మతులు జరిగాయి. కోటలో సిక్కు, హిందూ గుడులు, మొఘల్ కాలం నాటి మసీదులు, బ్రిటీష్ కాలానికి చెందిన పలు కట్టడాలు ఉన్నాయి. ఎంతో విశిష్టత కలిగిన ఆ కట్టడాలను పరిరక్షించడా నికి అధునాతనమైన సాంకేతికతను వాడుతున్నాం' అని ఆమె తెలిపారు. కాగా, గత సంవత్సరం సిక్కు పరిశోధకులు లాహోర్ కోటలో 100 దాకా చారిత్రాత్మక కట్టడాలను గుర్తించారు. వాటిలో 30 వరకు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. ది వాల్డ్ సిటీ లాహోర్ అథారిటీ అధికా రులు మిగిలిన వాటిని పరిరక్షించటం కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. లాహోర్ కోటకు పునర్ వైభవాన్ని తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కోటలో భాగమైన లవుడి గుడికి మరమ్మతులు జరిగాయి. హిందువుల నమ్మకం ప్రకారం.. రాముడి కుమారుడైన లవుడి పేరు మీదగానే లాహోర్ సిటీకి ఆ పేరు వచ్చిందని ఒక ప్రచారం ఉంది.

## ప్రతి 20 నిమిషాలకు ఒక భారతీయుడు..

**- అమెరికా బోర్డర్ దగ్గర ఏం జరుగుతోందంటే..**

ఉద్యోగావకాశాలు, మెరుగైన జీవనం కోసం చాలా మంది అమెరికా వెళుతుంటారు. వారిలో భారతీయులు కూడా అధిక సంఖ్యలో ఉంటారు. వారిలో కొందరు సక్రమంగా వీసాలు సంపాదించి అమెరికాలోకి ప్రవేశిస్తుంటే, మరికొందరు సరిహద్దు దేశాల నుంచి అక్రమంగా బోర్డర్ దాటుతుంటారు. ఈ క్రమంలో ప్రతి 20 నిమిషాలకు ఒక భారతీయుడు అరెస్ట్ అవుతున్నారట. సగటున రోజుకు 65 మంది భారతీయులను అమెరికా అధికారులు నిర్బంధిస్తున్నారట. 2025 జనవరి-డిసెంబర్ మధ్యలో 23,830 మంది భారతీయులను అదుపులోకి తీసుకున్నట్టు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం వెల్లడించింది. ఇలా అమెరికా సరిహద్దుల వద్ద పట్టుబడుతున్న వారిలో భారతీయులే అధికంగా ఉన్నారని అధికారులు తెలిపారు. అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించడానికి మెక్సికో, కెనడా దేశాలను చాలామంది ఉపయోగించుకుంటున్నారట. దుబాయ్, ఇస్తాంబుల్ మీదుగా కెనడా లేదా మెక్సికో చేరుకుని అక్కడి నుంచి అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారట. ప్రస్తుతం ఆ మార్గాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో చాలా మంది ఇతర ప్రమాదకర మార్గాలను ఎంచుకుంటున్నారట.

# విహాన్ మల్హోత్రా సెంచరీ

## జింబాబ్వేపై భారత్ ఘన విజయం - అండర్-19 వన్డే వరల్డ్‌కప్




అండర్-19 ప్రపంచ కప్ సూపర్ సిక్సెస్ (గ్రూప్-2)లో భారత్, జింబాబ్వే మధ్య బులవాయోలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో యువభారత్ 204 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 353 పరుగుల లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన జింబాబ్వే 37. 4 ఓవర్లలో 148 పరుగులకు ఆలవుట్ అయింది. ఆ జట్టులో లివో చిరారా (62, 77 బంతుల్లో) టాప్ స్కోరర్. క్లియాన్ బిగ్నాట్ (37), టటెండా చిముగోరో (29) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయకపోవటం గమనార్హం.

భారత బౌలర్లలో ఉదవ్ మోహన్, కెప్టెన్ ఆయుష్ మాత్రే 3 వికెట్ల చొప్పున, ఆర్ఎస్ అంబ్రీష్ 2, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్ ఒక్కో వికెట్ తీశారు.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యువభారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 352 పరుగుల భారీ స్కోరు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విహాన్ మల్హోత్రా (109 నాటౌట్; 107 బంతుల్లో 7 ఫోర్లు) శతకంతో ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (61; 62 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (52; 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) మరోసారి మెరుపులు మెరిపించాడు. ఆరోన్ జార్జ్ (23), ఆయుష్ మాత్రే (21), అంబరీష్ (21), వేదాంత్ త్రివేది (15) పరుగులు చేశారు. చివర్లో ఖిలాన్ పటేల్ (30; 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) దూకుడుగా ఆడాడు. దూకుడుగా ఆడిన వైభవ్ 24 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఒక దశలో 9 ఓవర్లకే 97/1తో నిలిచిన భారత్.. తర్వాత తడబడింది. చిముగోరో వేసిన 11 ఓవర్లో మాత్రే, వైభవ్ పెవిలియన్ చేరారు. కాసేపటికే వేదాంత్ కూడా చిముగోరో బౌలింగ్లోనే ఔటయ్యాడు. ఈ దశలో అభిజ్ఞాన్, విహాన్ 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అంబరీష్, ఖిలాన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన విహాన్ 104 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ చివరి రెండు ఓవర్లలో 36 పరుగులు చేయటం విశేషం.

జింబాబ్వే బౌలర్లలో చిముగోరో 3, పనాషే మజై 2, సింబరాషే 2, ధ్రువ్ పటేల్ ఒక వికెట్ తీశారు.

# బంగ్లాకు ఐసీసీ మరో షాక్

**- జర్నలిస్టులకు వీసాలు నిలిపివేత**

బంగ్లాదేశ్‌కు ఐసీసీ మరో షాక్ ఇచ్చింది. ఆ దేశ జర్నలిస్టులు భారత్‌కు రావడానికి వీసాలు ఇవ్వడానికి నిరాకరించింది. భారత్లో టీ20 ప్రపంచ కప్ -2026 మ్యాచ్‌లు ఆడటానికి బంగ్లాదేశ్ భద్రతా కారణాలను సాకుగా చూపి చివరకు టోర్నీకే దూరమైంది. ఇప్పుడు అదే కారణాన్ని చూపుతూ బంగ్లా జర్నలిస్టులు భారత్ రావడానికి వీసాలు నిరాకరించారు. ఈ విషయాన్ని ఐసీసీ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్‌కు రావడం సురక్షితం కాదని బంగ్లా ప్రభుత్వం చెబుతూనే ఉంది. దీంతో బంగ్లా జర్నలిస్టులకు వీసాలు ఇవ్వలేదని ఐసీసీ అధికారి ఒకరు చెప్పారు. టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ ఆడే మ్యాచ్‌ల్లు శ్రీలంకలో షెడ్యూల్ చేసిన సంగతి తెలిసిందే. ఇరుదేశాల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు నెలకొనడంతో భారత్‌లో ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడటానికి బంగ్లా నిరాకరించింది.. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని, తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. ఆ అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించింది. ఐసీసీ భద్రత అంచనా నివేదిక బంగ్లా జట్టుకు భారత్‌లో ఎలాంటి ప్రత్యక్ష ముప్పు లేదని పేర్కొంది. అయినా.. బంగ్లా మొండిపట్టు వీడకపోవడంతో ప్రత్యామ్నాయ జట్టుగా స్కాట్లాండ్‌ను ఎంపిక చేశారు.

ఐసీసీ నిర్ణయాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) మీడియా కమిటీ ఛైర్మన్ అంజద్ హుస్సేన్ ధ్రువీకరించారు. ఈసారి సుమారు 130 నుంచి 150 మంది బంగ్లాదేశ్ జర్నలిస్టులు అక్రిడేషన్‌కు దరఖాస్తు చేసుకోగా ఒక్కరికి కూడా అనుమతి లభించలేదని ఆయన తెలిపారు. మాకు తెలిసినంత వరకు బంగ్లాదేశ్‌కు చెందిన జర్నలిస్టులందరి దరఖాస్తులను తిరస్కరించారు. ఇంతకు ముందు ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని అంజద్ వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంపై బంగ్లాదేశ్ మీడియా ప్రతినిధులు విచారం వ్యక్తంచేస్తున్నారు. శ్రీలంకలో జరిగే టీ20 మ్యాచ్‌ల కవరేజీపై కూడా దీని ప్రభావం ఉంటుందన్నారు. ఐసీసీ ఈవెంట్ల చరిత్రలో ఇది చాలా దురదృష్టకరమైన ఘటన అని పేర్కొన్నారు. 1996 వరల్డ్ కప్ నుంచే ఐసీసీ ఈవెంట్లను కవర్ చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఆరిఫుర్ రెహమాన్ బాబు కూడా ఈసారి అనుమతి పొందలేకపోయారు. జట్టు పాల్గొనకపోయినా అసోసియేట్ దేశాల జర్నలిస్టులకు సాధారణంగా అనుమతి ఇస్తారు. అందరినీ తిరస్కరించడానికి కారణం ఏంటో అర్థం కావడం లేదు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.

## టీ20 ప్రపంచ కప్.. స్కాట్లాండ్ జట్టు ప్రకటన

అనూహ్యంగా టీ20 ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం దక్కించుకున్న స్కాట్లాండ్ తాజాగా ఈ మెగా టోర్నీ కోసం తమ జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు రిచీ బెరింగ్టన్ నాయకత్వం వహించనున్నాడు. 2024 ఎడిషన్‌లో ఆడిన వారిలో 11 మంది ఈసారి కూడా అవకాశం దక్కించుకున్నారు. ఎవరైనా ఆటగాడు గాయపడితే వెంటనే జట్టులో చేరేందుకు వీలుగా ఇద్దరిని ట్రావెలింగ్ రిజర్వ్‌లు, ముగ్గురిని నాన్ ట్రావెలింగ్ రిజర్వ్‌లుగా ఎంపిక చేశారు. గ్రూప్ సిలో ఉన్న స్కాట్లాండ్.. కోల్‌కతా వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్‌ను ఢీ కొట్టనుంది.

స్కాట్లాండ్ జట్టు ఇప్పటివరకు ఆరు సార్లు వరల్డ్ కప్ టోర్నీల్లో ఆడింది. అత్యుత్తమంగా 2021లో సూపర్ 12 దశకు చేరింది. తమకంటే మెరుగైన జట్లను ఓడించిన చరిత్ర స్కాట్లాండ్‌కు ఉంది. 2021 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్, 2022 ఎడిషన్‌లో వెస్టిండీస్‌ను మట్టికరిపించింది. 2024లో బలమైన ఆస్ట్రేలియాను ఓడించినంత పని చేసింది. మరి ఈసారి అనూహ్యంగా చోటు దక్కించుకున్న స్కాట్లాండ్ జట్టు ఎవరికి షాకిస్తుందో చూడాలి.

**టీ20 ప్రపంచ కప్ కోసం స్కాట్లాండ్ జట్టు:**

రిచీ బెరింగ్టన్ (కెప్టెన్), టామ్ బ్రూస్, మాథ్యూ క్రాస్, బ్రాడ్లీ క్యూరీ, ఒలివర్ డేవిడ్సన్, క్రిస్ గ్రీవ్స్, జైనుల్లా ఇహ్సాన్, మైఖేల్ జోన్స్, మైఖేల్ లీస్క్, ఫిన్లే మెక్‌క్రీత్, బ్రాండన్ మెక్‌ముల్లెన్, జార్జ్ మున్సే, సఫ్యాన్ షరీఫ్, మార్క్ వాట్, బ్రాడ్లీ వీల్.

## ఐపీఎల్‌కు ధోనీ సాధన

టీమిండియా మాజీ క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ ప్లేయర్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 కోసం సాధన మొదలెట్టాడు. మార్చి 26 నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. త్వరలో పూర్తి షెడ్యూల్ ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో రెండు నెలల ముందుగానే ధోనీ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. రాంచీలోని జేఎస్సీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సాధన చేస్తున్నాడు. ప్రాక్టీస్ సెషన్లో కొంతమంది యువ స్పిన్నర్లు సంధించిన బంతులను ధోనీ ఎదుర్కొన్నాడు. కుర్రాళ్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చి తన అనుభవాలను వారితో పంచుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఝార్ఖండ్ క్రికెట్ అసోసియేషన్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది.



# అదే జరిగితే.. పాక్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే!

టీ20 ప్రపంచ కప్ 2026.. పాకిస్తాన్-బంగ్లాదేశ్ నిర్ణయాల వల్ల రోజుకో వివాదం తెరమీదకి వస్తోంది. భద్రతా కారణాలను సాకుగా చూపుతూ భారత్‌లో ప్రపంచ కప్ ఆడబోమంటూ మొండి వైఖరి ప్రదర్శించిన బంగ్లాను ఈ టోర్నీ నుంచే ఐసీసీ తప్పించింది. ప్రత్యామ్నాయంగా స్కాట్లాండ్‌ను ప్రకటించింది. అయితే దీనికి నిరసనగా పాకిస్తాన్ కూడా ఈ టోర్నీకి దూరంగా ఉండాలనే ఆలోచనలోనే ఉంది. ఇప్పటికే జట్టును ప్రక టించినప్పటికీ.. తమ ప్రభుత్వ తుది నిర్ణయాన్ని బట్టే వరల్డ్ కప్ ఆడాలా.. వద్దా అనే దానిపై స్పష్టతనిస్తామని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ నఖ్వీ చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నఖ్వీ.. పాక్ పీఎంతో తాజాగా భేటీ అయ్యాడు. కాగా పాక్ పీఎం షరీఫ్.. ఈ విషయంపై వారంలోగా తమ తుది నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పినట్లు సమాచారం. నఖ్వీ వ్యాఖ్యల ప్రకారం ఒకవేళ ప్రభుత్వ అనుమతి లేకపోతే పాక్.. ప్రపంచ కప్ ఆడదు. ఈ విషయంపై ఇప్పటికే పీసీబీని ఐసీసీ హెచ్చరిం చింది కూడా. అయినప్పటికీ పాక్ అదే ధోరణి ప్రదర్శిస్తోంది. వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ ఆడకపోతే కఠిన పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తాను తీసిన గోతిలో తానే పడి భారీ మూల్యం చెల్లించుకో వాల్సి ఉంటుంది. పాక్ ఆడకపోతే ఏ ఏ శిక్షలు ఎదుర్కొంటుందంటే..

### ఆర్థిక నష్టం

ఐసీసీలోని ప్రతి మెంబర్ బోర్డు ఈ మెగా టోర్నీకి ముందే టోర్నమెంట్ పార్టిసిపేషన్ అగ్రిమెంట్ (టీపీఏపై సంతకం చేస్తుంది. చివరి నిమిషంలో సరైన కారణం లేకుండా వైదొలిగితే ఇది చట్టపరమైన ఉల్లంఘనగా పరిగణిస్తారు. దీని ఫలితంగా పాకిస్తాన్‌కు వచ్చే ఐసీసీ వార్షిక ఆదాయ వాటా సుమారు 34.5 మిలియన్ డాలర్లు (రూ.316 కోట్లు) నిలిపివేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న పీసీబీకి ఇది తట్టుకోలేని దెబ్బ. ఐసీసీ మొత్తం ఆదాయంలో దాదాపు 6 శాతం కోల్పోతే బోర్డు కోలుకోవడం అసాధ్యం.

### తీవ్ర శిక్షలు

ప్రభుత్వ జోక్యం కారణంగా టోర్నీ నుంచి తప్పుకుంటే.. ఐసీసీ దీనిని రాజకీయ జోక్యంగా పరిగణించే ప్రమాదం ఉంది. అప్పుడు విధించే శిక్షలు చాలా తీవ్రంగా ఉంటాయి. ప్రభుత్వ జోక్యం వల్లే పాక్ టోర్నీని బహిష్కరించిందని ఐసీసీ భావిస్తే పీసీబీ సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తుంది. గతంలో జింబాబ్వే, శ్రీలంక బోర్డులపై ఇదే కారణంతో ఐసీసీ నిషేధం విధించింది. అంతర్జాతీయ క్రికెట్ నుంచి సస్పెన్షన్, ఆసియా కప్ నుంచి బహిష్కరణ, భవిష్యత్తులో పాకిస్తాన్‌లో జరిగే టోర్నీల హోస్టింగ్ హక్కుల రద్దు వంటి పలు శిక్షలు అమలవుతాయి. ఇప్పటికే 2028 మహిళల టీ20 ప్రపంచ కప్‌నకు పాకిస్తాన్ ఆతిథ్య హక్కులు పొందింది. కానీ బహిష్కరణ జరిగితే అవి కూడా గాలిలో కలిసిపోతాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉన్నది కూడా నఖ్వీనే!

### పీఎస్ఎల్‌కు గండం

పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) అనేది పీసీబీకి ప్రాణం లాంటిది. కానీ అది విదేశీ ఆటగాళ్ల మీదే ఎక్కువగా ఆధారపడి ఉంది. ప్రపంచ కప్‌ను బహిష్కరిస్తే ఐసీసీ ఆదేశాలతో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి బోర్డులు తమ ఆటగాళ్లకు ఎన్వోసీలు ఇవ్వకుండా అడ్డుపడే అవకాశం ఉంది. అలా అయితే పీఎస్ఎల్ విలువే పడిపోతుంది.

### ద్వైపాక్షిక క్రికెట్‌పై ప్రభావం

క్రికెట్ ఆర్థిక వ్యవస్థ మొత్తం ద్వైపాక్షిక సిరీస్‌లపైనే ఆధారపడి ఉంటుంది. ఐసీసీకి అత్యధిక ఆదాయం తెచ్చే ప్రపంచ కప్‌లో ఆడకపోతే పాకిస్తాన్ మిగతా బోర్డుల మద్దతు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా లాంటి దేశాలు టూర్లు రద్దు చేస్తే పీసీబీకి స్వతంత్ర ఆదాయం పూర్తిగా క్షీణిస్తుంది.

పాకిస్తాన్‌ది మేకపోతు గాంభీర్యమేనని, ఇంతటి తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొనేందుకు సాహసం చేయకపోవచ్చని క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు.

# 'ఉస్తాద్' డబ్బింగ్ షురూ..

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రయూనిట్ శుభ వార్త చెప్పింది. ఆయన కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీని వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో కీలకమైన డబ్బింగ్ వర్క్ తాజాగా మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం మంగళవారం వీడియోను పంచుకుంది. దర్శకుడు హరీష్ శంకర్, చిత్ర నిర్మాతలు పూజా కార్యక్రమాలు డబ్బింగ్ పనులు మొదలుపెట్టారు. డబ్బింగ్,ఆర్ఆర్ పూర్తయితే సినిమాకు సంబంధించి మేజర్ వర్క్ పూర్తయినట్టే.

దర్శకుడు హరీష్ శంకర్, ఆయన బృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చకచకా పూర్తి చేసినా, అసలు సమస్య విడుదల తేదీ. ఇప్పటివరకూ ఈ మూవీ విడుదల తేదీపై స్పష్టమైన ప్రకటన ఇవ్వలేదు. వేసవి కానుకగా ఈ మూవీని తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే, తేదీ విషయంలో మాత్రం తర్జనభర్జనలు జరుగుతున్నాయి.



ముఖ్యంగా మార్చిలో పాన్ ఇండియా సినిమాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటివరకూ ఆయా చిత్ర బృందాలు ప్రకటించిన తేదీల ప్రకారం 'దురంధర్2', 'టాక్సిక్', 'ప్యారడైజ్', 'పెద్ది' చిత్రాలు ఒకదాని తర్వాత ఒకటి రానున్నాయి. ఒకవేళ వీటిలో ఒకట్రెండు పెద్ద చిత్రాలు వాయిదా పడితే మాత్రం 'ఉస్తాద్'కు అవకాశం దొరికినట్టే. ఇక ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకుంటున్నాయి. మూవీ నుంచి మరో సాంగ్ సిద్ధంగా ఉంది. దర్శకుడు హరీష్ శంకర్ ఈ విషయాన్ని తాజాగా పంచుకున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టయిలిష్‌గా కనిపించనున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# దేవర-2పై బిగ్ అప్‌డేట్



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీని పై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో సోషల్ మీడియాలో రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2' అప్డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేదాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. "ప్రపంచం ఎప్పటికీ గుర్తు పెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి" అని పేర్కొంది. 'దేవర 2'పై దర్శకుడు కొరటాల శివ.. గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు.

ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మే నుంచి 'దేవర-2'కు డేట్లు కేటాయిస్తారని తెలుస్తోంది.

# 'జన నాయగన్'కు కొనసాగుతున్న కష్టాలు

విజయ్ కథానాయకుడిగా హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్' కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్'కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు తాజాగా పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది.

సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా... అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని మంగళవారం సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.





## నేటి నుంచి ఓటీటీలో
## 'అన్నగారు వస్తారు'

ఇంటర్నెట్ డెస్క్: కార్తి, కృతిశెట్టి జంటగా నటించిన చిత్రం 'వా వాతియార్' (తెలుగులో 'అన్నగారు వస్తారు'). ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్న అనంతరం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడీ చిత్రం (Annagaru Vostaru) ఓటీటీలో అలరించేందుకు సిద్ధమైంది. జనవరి 28 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో (Amazon Prime Video) వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ను విడుదల చేసింది. తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ, తమిళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

# వెంకటేష్‌తో సినిమాకు ఇదే సరైన సమయం



'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' లాంటి విభిన్న చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడు తరుణ్ భాస్కర్. వెంకటేష్ హీరోగా ఓ సినిమా చేయనున్నట్లు కొన్నాళ్ల క్రితమే చెప్పిన సంగతి తెలిసిందే. కానీ, తర్వాత డైరెక్టర్‌గానే కాకుండా నటుడిగా వేరే సినిమాలతో బిజీగా ఉండటంతో వెంకీతో మూవీ ఆగిపోయిందన్న ప్రచారం జరిగింది. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమాపై స్పందించారు. సినిమా నిలిచిపోలేదన్నారు. డెక్కన్ డార్బీ (గుర్రపు పందెం) నేపథ్యంతో రాసుకున్న ఆ కథ.. ఇప్పుడే ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని అభిప్రాయపడ్డారు. ఆ సినిమాకు ఇదే సరైన సమయమని చెప్పాడు. స్క్రిప్ట్ సిద్ధమైనా దాని ద్వితీయార్థంలో కొన్ని చోట్ల సంతృప్తి కలగకపోవడంతో దానిపై వర్క్ చేసేందుకు మరింత సమయం తీసుకున్నానని తరుణ్ గత ఇంటర్వ్యూలో తెలిపారు. అది ఆలస్యం కావడంతో 'కీడా కోలా' తెరకెక్కించారు. ఇందులో ఆయన కూడా నటించడం విశేషం. ప్రస్తుతం వెంకటేష్.. త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం'లో నటిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం'లాంటి బ్లాక్ బస్టర్ ఇచ్చిన దర్శకుడు అనిల్ రావిపూడితో వెంకీ మరో సినిమా చేయనున్నట్లు సమాచారం. ఇవి పూర్తయ్యాక తరుణ్ భాస్కర్ సినిమా చేసే అవకాశాలున్నాయి.

తరుణ్ హీరోగా ప్రతిభను చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన సినిమా 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈషారెబ్బా హీరోయిన్. భర్త అహంకారాన్ని భార్య ఎలా అణిచిందన్న కాన్సెప్టుతో వచ్చిన మలయాళ మూవీ 'జయ జయ జయ జయహే'కు రీమేక్‌గా రూపొందింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇకపై నటనకు కాస్త విరామం ఇచ్చి, దర్శకత్వం పైనే దృష్టి పెడతానని తరుణ్ తెలిపారు. ప్రస్తుతం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ తెరకెక్కిస్తున్నానని చెప్పారు. కొత్త నటులతో మరో సినిమా రూపొందిస్తానన్నారు.

**చెప్పాల్సిన సమయంలో చెబుతా**

హీరోయిన్ ఈషా రెబ్బాతో ఉన్న రిలేషన్ గురించి క్లారిటీ ఇచ్చాడు. గత కొన్ని రోజులుగా తరుణ్ – ఈషా మధ్య ప్రేమాయణం కొనసాగుతోందని, వీరిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారు అంటూ వార్తలు వచ్చాయి. ఇక ఈ వార్తలపై తరుణ్ స్పందించాడు. ఈషా తనకు ఫ్రెండ్ కన్నా ఎక్కువ అని, తనకున్న బెస్ట్ ఫ్రెండ్స్ లో ఈషా కూడా ఒకరు అని చెప్పుకొచ్చాడు. అంతే కాకుండా చెప్పాల్సిన టైమ్‌లో చెప్పాల్సిన విషయం చెప్తానని తెలిపాడు. ఈ వార్తలన్నింటికీ ఫుల్ స్టాప్ పెట్టడానికి ఒక మంచి సమయం కోసం ఎదురుచూస్తున్నాను. ఫ్రెండ్ కంటే ఎక్కువ ఈషా నాకు. బెస్ట్ ఫ్రెండ్స్ లో ఒకరు. రెండేళ్లుగా అన్నీ తానే అయ్యింది. ఇందులో చెప్పడానికి కానీ, దాచడానికి కానీ ఏమీ లేదు. కానీ, అది చెప్పడానికి కూడా ఒక మంచి టైమ్ కావాలి అని చూస్తున్నానని చెప్పాడు.